# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 12, ఏప్రిల్ 2023 | 16 పేజీలు


విద్య యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు

## మహాత్మ జ్యోతిరావుపూలే

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



16లో...

రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 31

సహర్

ఉ॥ 04 : 34







- ఉపాధ్యాయులు అనుమతులు లేకుండానే విదేశాలకు
- ఉన్నత ఉద్యోగాలు పొంది కోట్లలో సంపాదన
- 10,20 ఏళ్ల తర్వాత స్వగ్రామాలకు...
- అధికారులను మచ్చిగా చేసుకొని ఉద్యోగాలు పొందడం
- జిల్లాలో ప్రహసనంగా మారిన అక్రమ ఉపాధ్యాయ పోస్టింగ్స్
- విద్యాశాఖపై ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం
- సమగ్ర విచారణ జరిపాలని

జిల్లా కలెక్టర్‌కు, సిఎంఓకు ఫిర్యాదు

2లో..



# విద్యాశాఖలో అవినీతి మాయ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : విద్యాశాఖలో ఉపాధ్యాయులుగా ఉద్యోగం పొంది, ఎలాంటి అనుమతులు పొందకుండానే విదేశాలకు వెళ్లుతున్నారు. విదేశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు ఉన్నత ఉద్యోగాలు పొంది కోట్లు సంపాదించుకొని 20 ఏళ్ల అనంతరం స్వస్థలాలకు వచ్చి మళ్లీ ఉద్యోగం పొందడంతో జగిత్యాల జిల్లాలో ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది. ఉపాధ్యాయులు చెప్పా పెట్టకుండా విదేశాలకు వెళ్లడం, తమ సొంత పనులు చేసుకొని లక్షలు, కోట్లు సంపాదించుకొని 5,10,15,20 సంవత్సరాల తర్వాత స్వగ్రామాలకు రావడం విద్యాశాఖ అధికారులకు లక్షలలో ముడుపులు చెల్లించడంతోనే జగిత్యాల జిల్లాలో మళ్లీ ఉద్యోగాలు పొందుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

2లో...



కాళేశ్వరం ప్రాజెక్టు ఇరిగేషన్ ఎఈని నిర్బంధించిన

## ఆరెంద గ్రామస్థులు

2లో...

మంథని రూరల్ - ప్రభాతవార్త: కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా ఆరెంద గ్రామానికి చెందిన తమ పంటలు ముంపుకు గురవుతున్నాయని తమకు తగిన విధంగా న్యాయం చేసి పంటనష్టం ఇవ్వాలని కోరారు. ముంపునకు గురౌవుతున్న భూములను తీసుకోవాలని ఎన్నిసార్లు ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకోని అధికారులు మంగళవారం ఆరెంద గ్రామానికి సర్వే నిమిత్తం వచ్చి కాళేశ్వరం ప్రాజెక్టు ఇరిగేషన్ ఎఇ వెంకన్నను గ్రామస్థులు గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్భందించారు.

## ఎసిబి వలకు చిక్కిన అవినీతి చేప

రూ.60వేల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడిన పెద్దపల్లి సబ్ రిజిస్టార్





వివరాలు మెయిన్‌లో...

నేడే నూతన వ్యవసాయ కళాశాల

# భవనం ప్రారంభోత్సవం





- రాష్ట్రంలో రెండో అతిపెద్ద కళాశాల
- ప్రారంభించనున్న మంత్రులు కేటీఆర్, నిరంజన్‌రెడ్డి
- ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేయాలి
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

తంగళపల్లి, ప్రభాతవార్త : ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులో నిర్మిస్తున్న వ్యవసాయ కళాశాల ప్రారంభానికి సిద్ధమైంది. 35 ఎకరాల విస్తీర్ణంలో 69.30 కోట్లతో ప్రభుత్వం ఈ కళాశాలను ఏర్పాటు చేసింది.

2లో...




# నేడే నూతన వ్యవసాయ కళాశాల భవనం ప్రారంభోత్సవం






మొదటి పేజి తురువాయి..

16 ఎకరాల్లో జీప్లస్ 2 పద్దతిలో కళాశాల భవనం విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరు హాస్టళ్లు, 19 ఎకరాల్లో వ్యవసాయ పరిశోధనా క్షేత్రం, ఫాంలాండ్స్ ను నిర్మించింది. అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు, ప్రయోగశాల, సెమినార్ రూమ్‌లు, అధ్యాపకుల గదులు, అసోసియేట్ డీన్ చాంబర్, ఆధునిక లైబ్రరీ ఏర్పాటు చేశారు. ఈ నెల 12 వతేదీన ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ కళాశాల భవనం, హాస్టల్ స ను ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్ క్షేత్రస్థాయిలో ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను, హెలిప్యాడ్ సభాస్థలిని పరిశీలించారు. వ్యవసాయ కళాశాల భవనం ప్రారంభోత్సవం అనంతరం మంత్రులు రైతులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్న దృష్ట్యా, కళాశాల భవనం ప్రక్కన సిద్ధం చేస్తున్న సభావేదిక, ప్రజల కోసం ఏర్పాటు సిద్ధం చేయాలన్నారు. వేదిక పక్కన వీఐపీలకు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రజలకు రైతులకు మీడియా ప్రతినిధులకు సరిపడా తాగునీటి, భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రారంభోత్సవంకు వచ్చే ముఖ్య అతిథులు, వీఐపీలకు భవనంకు సంబంధించి సివిల్ స్ట్రక్చర్‌తో పాటు అన్ని విభాగాల ఫంక్షనింగ్(పనితీరు) తెలిసేలా ఏర్పాట్లు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్‌కు సూచించారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఏర్పాట్ల పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఎన్.ఖీమ్యానాయక్, ఆర్డీవో టి.శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారి రణధీర్‌రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి, డిసివో బుద్ధ నాయకుడు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖలో అవినీతి మాయ

మొదటి పేజి తురువాయి..

జగిత్యాల జిల్లాలో అనేక మంది ఉపాధ్యాయులు చెప్పా పెట్టకుండా సంవత్సరాలకు కొద్ది ఇతర దేశాలకు వెళ్లి వచ్చి ఉద్యోగం పొందడం పలు విమర్శిలకు భావిస్తుంది.గత పది సంవత్సరం నుండి అనేక మంది ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు తమ పరిధి కాకుండా పోస్టింగ్స్ ఇచ్చారు.గత 2019 సంవత్సరం నుండి ఈ అక్రమ పోస్టింగ్స్ ప్రహసనం విద్యాశాఖ ఉన్నత అధికారుల అండదండాలతో కొనసాగుతూనే ఉంది.అధికారుల అనుమతి లేకుండా 9 సంవత్సరాలు ఉపాధ్యాయ విధులకు హాజరుకాకుండా ఉన్న తిరుకోవెల కళా పల్లవి అనే ఉపాధ్యాయురాలికి 2019 అక్టోబర్ 03 నాడు కథలాపూర్ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ చింతకుంట పాఠశాలకు ఆమెకు తిరిగి పోస్టింగ్ ఇచ్చారు.ఈ వ్యవహారం జిల్లా విద్యాశాఖ పరిధిని కాకుండా డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యూకేషన్ పరిధి కూడా దాటి ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయాన్ని అప్పటి జిల్లా విద్యాశాఖ అధికారి సదరు ఉపాధ్యాయురాలు వద్ద లక్షల్లో డబ్బులు తీసుకొని అక్రమ పోస్టింగ్ ఇచ్చారని ప్రచారంలో ఉంది.ప్రస్తుతం సదరు ఉపాధ్యాయురాలు 317 జీవోలో భాగంగా సిరిసిల్ల జిల్లాకు వెళ్లినట్లు తెలిసింది.అట్లాగే సారంగాపూర్ మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రంగాపూర్‌కు చెందిన ఎస్జీటీ ఉపాధ్యాయుడు ఎండి అజీద్ 10-07-2017 నుండి 31-07-2017 వరకు అధికారికంగా ఒక్క నెల సెలవు కోరి 2019 వరకు తన ఉపాధ్యాయ విధులకు హాజరుకాకుండా సదరు ఉపాధ్యాయునికి 2019 అక్టోబర్ 29న మూడు సంవత్సరాల తర్వాత సదరు ఉపాధ్యాయుడు ఎండి అజీద్‌ను జిల్లా విద్యాధికారి తన పరిధి దాటి తిరిగి విధుల్లోకి తీసుకోవడం జరిగింది.ఈ వ్యవహారంలో లక్షల్లో డబ్బులు ఉన్నతాధికారులకు ముట్టినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం 20 సంవత్సరాలు అధికారుల అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లి వచ్చిన టి శ్రీనివాస్ అనే ఉపాధ్యాయుడు రాయికల్ మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తాట్లవాయిలో ఎస్జీటీగా పనిచేస్తూ 2003 నుండి అనాధికారికంగా 20 సంవత్సరాల నుండి విధులకు హాజరు కాకున్నా అతనికి గత ఫిబ్రవరీ నెల 2023 ఫిబ్రవరీ 20న తిరిగి ఇబ్రహీంపట్నం మండల కోమటికొండాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో తిరిగి ప్రస్తుత జిల్లా విద్యాధికారి డా.బి.జగన్మోహన్‌రెడ్డి పోస్టింగ్ ఇవ్వడం జరిగింది.ఈ వ్యవహారంలో 20 సంవత్సరాలుగా అనాధికారిక సెలవులో ఉన్న సదరు ఉపాధ్యాయుడు లక్షలలో రూపాయలు జిల్లా విధ్యాశాఖ ఉన్నతాధికారులకు అందజేస్తున్నట్లుగా పలువురు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ పరిధిలోని పోస్టింగ్స్ కూడా జిల్లా విద్యాధికారి ఇవ్వడంతో పలు అనుమానాలకు తావిస్తుంది.ఈ అక్రమ పోస్టింగ్స్ విషయమై ఒక ఉపాధ్యాయ సంఘం గత జిల్లా విద్యాధికారిపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో సదరు విద్యాధికారి జిల్లా నుండి బదిలీ చేయించుకొని మంచిర్యాలకు వెళ్లినట్లు తెలుస్తుంది.ప్రస్తుతం 20 సంవత్సరాల తర్వాత ఉద్యోగంలోనికి ఎక్కిన ఉపాధ్యాయునిపై ఉపాధ్యాయ సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.కాగా సిఎంవో నుండి విచారణకు ఆదేశించినట్లు తెలిసింది.20 సంవత్సరాల తర్వాత ఉద్యోగంతో ప్రవేశించిన సదరు ఉపాధ్యాయుడు వేరే పేరుతో పాస్పోర్ట్ పొంది విదేశాల నుండి తిరిగి వచ్చినట్లు పలువురు గుసగుసలాడుతున్నారు.

**నిబంధనలు ఏమి చెబుతున్నాయంటే...:** సంవత్సర కాలం అనధికారికంగా సెలువులు ఉంటే సదరు ఉపాధ్యాయునికి విద్యాశాఖ నోటిసులు జారీచేసి తన ఉద్యోగం నుండి టెర్మినేట్ చేయాలి.ఒక ఉపాధ్యాయుడు ఐదు సంవత్సరాలుగా అనధికారిక సెలువులో ఉండి మళ్లీ ఉద్యోగం కోరుకుంటే డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అనుమతితో మళ్లీ పోస్టింగ్‌కు అనుమతి కోరే అవకాశం ఉంది.ఐదు సంవత్సరాల పైబడి అనధికారిక సెలువులో ఉంటే సదరు ఉపాధ్యాయుడు ప్రభుత్వానికి అప్పీలు చేసుకొని ప్రభుత్వ అనుమతితో తన ఉద్యోగానికి తిరిగి ధరఖాస్తు చేసుకోవాలి.ప్రభుత్వ ఆదేశాలతోనే జాబులో జాయిన్ కావాలి.కానీ నేడు జగిత్యాల జిల్లాలో అనేకమంది ఉపాధ్యాయులు 5,15,20 సంవత్సరాలు అనధికారికంగా ఇతర దేశాలకు వెళ్లడం తమ సొంత పనులు చేసుకోవడం లక్షలలో డబ్బులు సంపాందించుకొని మళ్లీ వచ్చి పైరవీలతో ఉద్యోగం పొందడంతో జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు ఇలా అనధికారికంగా ఎలాంటి అనుమతులు లేకుండా సంవత్సరాల తరబడి ఉద్యోగాన్ని వదిలి వెళ్లి నేడు మళ్లీ ఉద్యోగం పొందిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు జిల్లా వాసులు కోరుతున్నారు.

### ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం
### ఇతర ఉపాధాయులు ఇలాగే ఆలోచిస్తారు
### మచ్చ శంకర్,ఎస్టీయు టిఎస్,జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి



ఉపాధ్యాయులు ఎలాంటి అనుమతులు లేకుండా విదేశాలకు వెళ్లడం 5 సంవత్సరాల తర్వాత మళ్లీ వచ్చి ఉద్యోగాలు పొందడం నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని,దీనిపై పూర్తి విచారణ జరిపించాలి.విధులకు వెళ్లకుండా 5 సంవత్సరాల వరకు ఉపాధ్యాయులకు అవకాశం ఉంటుందని,5 సంవత్సరాల తర్వాత ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగం నుండి తొలగించడం జరుగుతుందన్నారు. కొత్త జిల్లాలు ఏర్పడ్డాక సంవత్సరాలు గడిచినా, విద్యాశాఖ అధికారులు ఉద్యోగం చేస్తున్నారా లేదా అని,ఉద్యోగిని గుర్తించకపోవడం,20 సంవత్సరాల అనంతరం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు.నైపుణ్యం ఉన్నా చాలా మంది ఉద్యోగులు ఇలాగే ఇతర దేశాలకు వెళ్లి వచ్చి ఉద్యోగం పొందే అవకాశం ఉందని,గతంలో 5 సంవత్సరాల పైబడి ఉండి ఉద్యోగం కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉంటుందని,ఇలాంటి సంఘటనలు జరగకుండా విద్యాశాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

### విద్యాశాఖ అధికారులు వైఫల్యం
### దీర్ఘ సెలవులలో ఉన్నవారిని గుర్తించకపోవడం విడ్డూరం
### భోగ రమేష్,జగిత్యాల జిల్లా అధ్యక్షులు,తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్

జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారుల వైఫల్యం తన పరిధిలో పనిచేసే ఉపాధ్యాయుడు దీర్ఘ సెలవులలో ఉన్నట్లయితే ఆ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేధించాలని,5 సంవత్సరాలకు మించి ఒక ఉపాధ్యాయుడు గైర్హాజరు అయితే అతనికి నోటీసులు ఇచ్చి ఉద్యోగాన్ని తొలగించాల్సి ఉంటుంది.దీర్ఘ కాలిక సెలవులో ఉన్నవారిని విద్యాశాఖ అదికారులు గుర్తించక,వారిని నోటీపై చేయకపోవడం వల్ల,దీన్ని ఒక అవకాశంగా మార్చుకొని ఉన్నత స్థాయి అధికారులతో పైరవీలు చేసుకొని ఉద్యోగం తిరిగిపొందుతున్నారన్నారు. ఈ పద్ధతి మారాలని,దీర్ఘకాలిక సెలువుల్లో అనధికారికంగా వెళ్లిన వారిని ఎట్టి పరిస్థితిల్లో ఉద్యోగంలోకి తీసుకోవద్దని,ఈ మధ్య అనధికారికంగా విధుల్లో చేరినవారిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి,విద్యాశాఖ ప్రతిష్టతను కాపాడి ఇతర ఉపాద్యాయులకు ఇలాంటి ఆలోచన రాకుండా చూడాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఎంతగానో ఉన్నదని అన్నారు.



## కాళేశ్వరం ప్రాజెక్టు ఇరిగేషన్ ఎఇని
# నిర్భంధించిన ఆరెంద గ్రామస్థులు





**మంథని రూరల్ - ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా ఆరెంద గ్రామానికి చెందిన తమ పంటలు ముంపుకు గురవుతున్నాయని తమకు తగిన విధంగా న్యాయం చేయాలని పంటనష్ట ఇవ్వాలని ముంపునకు గురవుతున్న భూములను తీసుకోవాలని ఎన్నిసార్లు ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకోని అధికారులు మంగళవారం ఆరెంద గ్రామానికి సర్వే నిమిత్తం వచ్చి కాళేశ్వరం ప్రాజెక్టు ఇరిగేషన్ ఎఇ వెంకన్నను గ్రామస్థులు గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర బంధించారు. మంగళవారం ఆరెంద, మల్లారం గ్రామాలకు చెందిన ముంపు గురవుతున్న భూములను సర్వేచేయటానికి వచ్చిన అధికారి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్బంధించారు. తాము గత నాలుగు సంవత్సరాల నుండి కాళేశ్వరం బ్యాక్‌వాటర్‌తో ఆరెంద, మల్లారం గ్రామాలకు చెందిన రైతలకు సంబంధించిన 382ఎకరాల వ్యవసాయ భూమి ప్రతి సీజన్‌లో ముంపుకు గురికావటంతో తాము వ్యవసాయం చేసుకోలేక పో తున్నామని దీనితో ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు పేర్కొన్నారు. ముంపుకు గురవుతున్న భూములను ప్రభుత్వం తీసుకుని తమకు పరిహారం ఇవ్వాలని వారు కోరారు. ప్రాజెక్టు నిర్మించటం ద్వార తాము ఏడాదికి 2పంటల చొప్పున 8 పంటలను నష్టపోవాల్సి వచ్చిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిరా ్మణం సమయంలో తమ గ్రామాలకు రైతులకు చెందిన వ్యవసాయ భూములకు ఏలాంటి ముంపు ఉండదని గోదావరినదికి కరకట్టలు నిర్మాణం చేస్తామని అధికారులు చెప్పి నేడు తప్పించుక తిరుగుతున్నారని వారు అన్నారు. ఇరిగేషన్ అధికారిని నిర బంధించిన విషయాన్ని తెలుసుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు అధికారులు, ఉన్నతాధికారులు గ్రామస్థులతో మాట్లాడి త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామి ఇవ్వటంతో అధికారిని విడిచిపెట్టారు. కాగా ఈ సంఘటన మండలంలో సంచలనం సృష్టించింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి
## జిల్లా కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్, ఏప్రిల్11, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సంబందిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పెద్దవంగర మండలంలో ముందుగా ధాన్యం రానున్నందున అక్కడ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా రైతులు భద్రపరుచుకునే విధంగా అవగాహన పరుచాలన్నారు. కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యం తడిసిపోకుండా భద్రపరుచుకునేందుకు టార్ఫాలిన్‌లు ముందస్తుగా సిద్ధం చేసుకోవాలన్నారు. అలాగే అవసరాలకు తగ్గట్టుగా గన్ని బ్యాగ్స్ సిద్ధంచేసుకోవాలన్నారు. కేసముద్రం, కురవి మండలాల్లో తగ పిర్యాదులను దృష్టిలో పెట్టుకొని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ డేవిడ్, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, సివిల్‌సప్లై జిల్లా మేనేజర్ కృష్ణవేణి, పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, సహకార శాఖ అధికారి ఖుర్షిద్, మార్కెటింగ్ అధికారి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిన......
# మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే

## మండల వ్యాప్తంగా ఘనంగా జయంతి వేడుకలు

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలో మంగళవారం రోజున మహాత్మా జ్యోతిబా పూలే 196వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సుందరగిరి, ఉల్లంపల్లి గ్రామాల్లోని మహాత్మా జ్యోతి బాపూలే విగ్రహాల వద్ద జయంతి వేడుకల్లో భాగంగా విగ్రహాలకు ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్‌లు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది కేవలం చదువు మాత్రమేనని, ఆ చదువును బడుగు బలహీన వర్గాలకు అందించడం కోసం తన జీవితాన్ని సైతం దారబోసిన మహోన్నతుడు మహాత్మా జ్యోతిబా పూలే అని అన్నారు. సుందరగిరిలో సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ ఆధ్వర్యంలో, ఉల్లంపల్లిలో యువ ప్రతిభ యూత్



అసోసియేషన్ సుదగోని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. జయంతి వేడుకలను పురస్కరించుకొని ఉల్లంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. నవాబుపేటలో కూడా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాలను సర్పంచ్ సుద్దాల ప్రవీన్ ఆధ్వర్యంలో నిర్వహించి, విగ్రహం నిర్మాణం కొరకు అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, ఎంపిడీఓ ఎం నర్సయ్య, రైసస మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, ఎంపిటీసీలు మంకు స్వప్న, మెడబోయిన తిరుపతి, పంచాయితీ కార్యదర్శులు శ్రీకాంత్, రాజేశ్వర్‌రావ్, బీజేపీ పార్టీ నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి, ఆయా గ్రామాల పాలకవర్గం సభ్యులు, కోఆప్షన్ సభ్యురాలు జేరుపోతుల జయశ్రీ, వివిధ పార్టీల మండల అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. కొండాపూర్, బొమ్మనపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో కూడా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుందరగిరిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే జయంతి వేడుకల్లో భాగంగా గ్రామంలో ఎండలో ర్యాలీ తీయుటపై పలువురు గ్రామ యవకులు అభ్యంతరాలు తెలిపారు.

# యువత జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడవాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :

అణగారిన వర్గాలను చైతన్యవంతం చేసి చదువు ద్వారానే తమ జీవితాలు మారుతాయని గొంతెత్తి చాటిన సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలేను నీటి యువత మేధావి వర్గం ఆయన అడుగుజాడల్లో నడవాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనరసయ్య,సర్పంచి బూర్ల సింధుజ జయంతోత్సవ కమిటీ అధ్యక్షుడు బాసంపెల్లి రాజేశ్వర్ అన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసమానతలు రాజ్యమేలుతున్న కాలంలో అగ్రవర్ణాలు కింది కులాలను అణగదొక్కుతున్న తీరును గ్రహించి విద్య అనే ఆయుధం ద్వారానే వీరు అన్యాయాలకు అసమానతులకు దూరమవుతారని పాఠశాలలను స్థాపించి శ్రీ విద్యకు పునాదులు వేసిన సంస్కరణవాది మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బూర్ల సత్యనారాయణ,ప్రధన కార్యదర్శి కవ్వంపల్లి శంకర్, బసంపల్లి వినోద్, సచిన్ మనోహర్,మండల నాయకులు మామిడాల రమేష్, గొల్లే లక్ష్మణ్, సతీష్,కళ్లెం లక్ష్మణ్, సతీష్, కళ్లెం లక్ష్మణ్, కాంపెల్లి కొండయ్య,నేతరి పోచయ్య,నారాయణ,బంగ్లా శ్రీనివాస్, బాపయ్య, శ్రవణ్, అమ్ముల శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరికలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పలువురు నాయకులు,మాజీ శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు మల్కాజ్గిరి ఎంపీ అనుముల రేవంత్‌రెడ్డి సమక్షంలో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేశారు. పార్టీలో కాల్వశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పులి ఇంద్రకరణ్‌రెడ్డి(బాజి)తో పాటు రానవీణ క్రాంతి,మూల రాజిరెడ్డి,గీట్ల రవీందర్‌రెడ్డి,పలువురు పార్టీలో చేరగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కాన్వకాపి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే బూతు స్థాయిలో అధికంగా సభ్యత్వాలు నమోదు చేసిన బూతు ఎన్రోలర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి మునీర్,పందిళ్ళ ఎంపీటీసీ రావి సదానందం,పెగడపల్లి సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,మాదాస్ సతీష్,గజేనావేని సదయ్య,కొత్తూరు మొండయ్య,బంగారు లావణ్య రమేష్,మేడి అశోక్‌గౌడ్,సబ్బని రాయమల్లు,రానవేణ సతీష్,రానవేణ శ్రీనివాస్,అల్లం దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంఘాల ఆద్వర్యంలో జరిగే అంబేడ్కర్ జయంతి సభను విజయంతం చేయండి

మంథని - ప్రభాతవార్త




డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఈనెల 14న మంథనిలో ప్రతిపక్షపార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే జయంతి సభను ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటి పిలుపునిచ్చింది. మంగళవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత సంప్రదాయానికి బిన్నంగా అంబేడ్కర్ అన్ని వర్గాలకు చెందిన నేతగా భావించి అందరిని బాగస్వాములను చేయాలనే అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటిలో అన్ని వరా ్గలకు ప్రాధాన్యత ఇచ్చి ఘనంగా నిర్వహించటానికి ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. అంబేడ్కర్ జయంతి రోజు పట్టణంలోని గాంధీచౌక్‌లో ఉదయం 10గంటలకు సభనిర్వహించటం జరుగుతుందని ఈ సభలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటి 2023 చైర్మన్ ఇనుముల సతీష్, కన్వీనర్లు సెగ్గెం రాజేశ్, పోతరవేన క్రాంతికుమార్, బూడిద గణేష్, బూడిద తిరుపతి, ఆర్ల సందీప్, మంథని లింగయ్య, విరుగురాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గర్బిణిలు పౌష్టికాహారం తీసుకోవాలి

రామగిరి, ఏప్రిల్11, ప్రభాతవార్త



గ్రామంలోని ప్రతి గర్బిణి స్త్రీలకు ప్రభ్వుతం నుంచి వస్తున్న పౌష్టికాహారంను తీసుకొని క్రమంగా తీసుకోవాలని సర్పంచ్ పల్లె ప్రతిమ అన్నారు. మంగళవారం రత్నాపూర్ పరిధిలోని రాంనగర్ అంగన్వాడీ కేంద్రం పరిధిలోని గర్బిణి స్త్రీలకు ప్రభ్వుతం నుంచి వచ్చిన పౌష్టికాహారంను పంపిణీ చేశారు. ఈసందర్భంగా కేంద్రం పరిధిలోని ప్రతి గర్బిణి స్త్రీ పౌష్టికాహారంను కేంద్రంలో తీసుకొని క్రమంగా తీసుకోవాలన్నారు. తద్వారా కడుపులో బిడ్డ సురక్షింతగా పెరుగడమే కాకుండా ఆరోగ్యంగా జన్మిస్తుందన్నారు. అదే విధంగా కేంద్రం నుంచి చిన్నపిల్లలకు వస్తున్న పౌష్టికాహారంను పిల్లలకు సమయంకు క్రమంగా ఇవ్వాలన్నారు తద్వారా వారు ఆరోగ్యంగా పెరుగుతారని అన్నారు. ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్, వార్డు సభ్యులు, కేంద్రం పరిధిలోని గర్బిణి స్త్రీలు, తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు



# సింగరేణి ప్రవేట్‌పరం వ్యతిరేకం పోరాటాలకు సిద్ధం కావాలి-వెంకట్రావ్

రామగిరి, ఏప్రిల్11, ప్రభాతవార్త



సింగరేణి సంస్థ కేంద్ర ప్రభత్వం ప్రవేట్‌పరం చేయాలని కుట్రలు పన్నుతుందని దానికి వ్యతిరేకంగా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో విడతల వారిగా పోరాటాలకు కార్మికులంతా కలసి కట్టు సిద్ధం కావాలని అధ్యక్షులు బి.వెంకట్రావ్ అన్నారు. మంగళవారం మండలంలోని అడ్రియా లాంగ్‌వాల్ ప్రాజేక్టు ఆవరణలో ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, ఫిట్ సెక్రటరీ దాసరి మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ మోడి ప్రభుత్వం సింగరేణిని ప్రవేట్ పరం చేయాడానికి అవలంభిస్తున్న వివిధ రకాల తీరును వివరించిన ఆయన మడ్డింపడ్డారు. ప్రభుత్వ సంస్థగా అధిక లాభాలను అర్జించి వేల కార్మిక కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న సంస్థ సింగరేణిని రాబందుల పాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చారించారు. అదే విధంగా టీబీజీకేఎస్ సాంధించిన కార్మిక హక్కులు బదిలీ వర్క్లర్లను జనరల్ మజ్దూర్లుగా ప్రమోషన్, కార్యుణ నియమాకాలు, కార్మికుల తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, రూ.10 లక్షల వడ్డీలేని రుణం, తదితర వాటిని సాందించామని వివరించిన ఆయన రాబోయ్యే రోజుల్లో కార్మికులకు అండగా ఉండి కార్మిక పక్షపాతి కేసీఆర్ సారధ్యంలో పోరాడేది టీబీజీకేఎస్ అని భారోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు దేవ శ్రీనివాస్, దామోదర్, రాజయ్యు, సమ్మయ్యు, రవిశంకర్, మహేష్, సతీష్‌రెడ్డి, నరేష్, తదితరులున్నారు.

# బడుగు,బలహీన వర్గాల ప్రజల్లో ఆత్మసైర్యం కల్పించిన మహనీయుడు జ్యోతిబాపూలే

రామగిరి, ఏప్రిల్11, ప్రభాతవార్త



కులంపేరుతో తరతరాలుగా అణచివేతలకు, వివక్షతలకు గురైన బడుగు, బలహీన వర్గాల్లో ఆత్మసైర్యం కల్పించి, వారి హక్కుల కొరకు పోరాడి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిబాపూలే అని వివిధ పార్టీల నాయకులు అన్నారు. మంగళవారం ఏప్రిల్11 జ్యోతిబాపూలే 197వ జయంతిని పురస్కరించుకోని ముందుగా ప్రజాపరిషత్తు కార్యాలయంలో ఎంపిపి దేవక్క, అలాగే బిజెపి ఆధ్వర్యంలో సెంటీనరీకాలనీలోని తెలంగాణ చౌరస్తా వద్ద మూల్మూరి శ్రీనివాస్, కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకులు, అలాగే ఎస్సి ఎస్టీ సింగరేణి ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు ఆకునూరి బాలంకూస్, కల్వచర్ల గ్రామంలో సర్పంచ్ గంట పద్మ, ముస్త్యాలలో సర్పంచ్ రామగిరి లావణ్యలు వేర్వురుగా జ్యోతిబాపూలే 197వ జయంతిని నిర్వహించారు. ఈ జయంతిలో భాగంగా ముందుగా పూలమాలను వేశారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజం మార్పు సాధ్యమని కుల వ్యవస్థను పూర్తిగా నిర్మూలించినప్పుడే అభివృద్ధి సాధ్యమైతుందని కులం పేరుతో తరతరాలుగా అణచివేతలకు, వివక్షతలకు గురైన బడుగు బలహీన వర్గాల్లో ఆత్మసైర్యం కల్పించి, వారి హక్కుల కొరకు పోరాడి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిబాపూలే అని అన్నారు. ఈ వేర్వువేరుగా జరిగిన కార్యక్రామాల్లో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త

సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడైన జ్యోతిబా పూలే జయంతి వేడుకలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో జువ్వాడి భవన్‌లో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంట రానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటూ మహిళోద్ధరణకు కృషి చేశారని, 1873సెప్టెంబర్ 23న పూలే తన అనచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందడానికి సత్యశోధక్ సమాజ్‌ను ఏర్పాటు చేశారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్య నారాయణ, ఉపాధ్యక్షులు నయీం, యూత్ అధ్యక్షుడు రిజ్వాన్‌పాషా, మైనార్టీ అధ్యక్షుడు షేక్ సాదిక్, నాయకులు బారి, నర్సయ్య, జమీల్, రిజ్వాన్, సురేష్, యాకూబ్, జబ్బార్, రియాజ్, విజయ్, నసీర్ తదితరులు పాల్గొన్నారు.



జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి లర్పించారు. ఈ కార్య క్రమంలో యువజన సంఘాల నాయకడు గాంధారి శ్రీనివాస్, నీలి శ్రీనివాస్, బద్రి సత్యం, సత్యనారాయణ, భూమేశ్వర్,

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : మండలంలోని సిరికొండ గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిబా పూలే 197వ



లక్ష్మణ్, లక్ష్మీనర్సయ్య, రాజేష్, మహానంది, వరుణ్‌తేజ, అర్జున్, వినేష్‌తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో సీనియర్ కేజీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుండి అన్ని విషయాల్లో అవగాహన కల్పించాలన్నారు. శిశుమందిర్ పాఠశాలలో విద్యతో పాటూ వినయంను కూడా అందించే పాఠశాలలన్నారు. అనంతరం విద్యార్థులు పలు రకాల వేశాధారనలో ప్రదర్శించిన ప్రదర్శనలు ఆక ట్టుకున్నాయి. ఈ కార్య క్రమంలో ప్రబంధకారిణి అధ్యక్షుడు వేముల రవి కిరణ్, కార్యదర్శి చంద్రమోహన్, చెట్‌పల్లి శంకర్, పెండెం గణేష్, శివప్రసాద్, సందీప్, మనోజ్, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, ప్రధానా చార్యులు నితీన్ ఉపాధ్యాయులు అమర్‌నాథ్, సాయిదివ్య, ప్రభాకర్, రాజగంగాధర్, వనిత, నవ్య, మానస, స్పందన తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి పూలమొక్కల పంపిణీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని 16వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మరాజరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మున్సిపల్ చైర్మెన్ సూచనలతో హరితహారంలో భాగంగా ఇంటింటికి పూలమొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకు పచ్చ తెలంగాణ కోసం హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, దీనిలో భాగంగానే పట్టణంలోని నర్సరీల్లో వేలాది మొక్కలు నాటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీ పావని, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు బలిజ శివప్రసాద్, నాయకులు చిన్నయ్య, శేఖర్, సత్తయ్య, వేణుగోపాల్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం బాలరాజుపల్లి గ్రామంలో మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఎంపీపీ కూసుమల్ల రమాదేవి జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జెడ్పి టిసి బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నుండి ఒక కాంతి లాగా వెలిగిన సంఘ సంస్కర్త మాత్మ జ్యోతిరావు పూలేను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అన మానతలు రాజ్యమేలుతున్న రోజుల్లో నిమ్న వర్గాలు అణిచివేయాలని చూస్తున్న బ్రాహ్మణీయ వ్యవస్థకు ఎదురొడ్డి పోరాటం చేసిన యోధుడు జీవితాన్ని పాఠ్య పుస్తకాలలో ప్రచురించాలన్నారు. తక్కువ జాతి వారికి విద్య నిషేధమున్న



అగ్రవర్ణాలకు భయపడకుండా మొదట తన భార్యకు చదువు నేర్పిసావిత్రిబాయి పూలే ద్వారా స్త్రీలకు విద్యను అందించేందుకు పాఠశాలలను ఏర్పాటు చేసిన భారతదేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలు మహాత్మా సావిత్రిబాయి పూలే అన్నారు. విద్య లేకపోవడం వల్లనే అన్నగారిన జాతులు అణగదొక్కబడుతున్నాయని గ్రహించి విద్యను అందించి సమాజంలో నిన్న వర్గాలకు ఒక గుర్తింపు తీసుకువచ్చిన జ్యోతిరావు పూలేను పాలకులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి వైస్ ఎంపీపీ ముగ్గురం రమేష్, సర్పంచుల పురం మండల అధ్యక్షుడు ధారబోయిన నరసింహ యాదవ్, సర్పంచ్ కుంటోరి రాజయ్య, ఉపసర్పంచి అడవాల తిరుపతి, ఎంపీటీసీ దండ వెంకటేశ్వర్లు ,కేసీఆర్ సేవాదళం జిల్లా ప్రధాన కార్యదర్శి చేతలకు అంతయ్య, మాజీ ఎంపీటీసీ ఎర్రోళ్ళ రాములు, కిరణ్‌కుమార్, మండల విద్యాధికారి సంపత్‌రెడ్డి, ఆర్ఐ సంపత్, కోరుకంటి మల్లయ్య, సతీష్, కోరుకుంటూ లచ్చన్నలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఇఫ్తార్ విందు

కోరుట్ల, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో వారు మాట్లాడుతూ రంజాన మాసం ముస్లింలకు ఎంతో పవిత్ర మాసమని, ఈ మాసంలో ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు ఉంటారన్నారు. అనంతరం పలువురు ముస్లిం నాయకులకు పండ్లు తినిపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు నయీం, యూత్ అధ్యక్షుడు రిజ్వాన్‌పాషా, మైనార్టీ అధ్యక్షుడు షేక్ సాదిక్, నాయకులు బారి, నర్సయ్య, జమీల్, రిజ్వాన్, సురేష్, యాకూబ్, జబ్బార్, రియాజ్, విజయ్, నసీర్‌లతో పాటూ పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

# బహుజనుల బతుకుల్లో వెలుగులు నింపిన యోధుడు పూలే

## -వెల్ది సర్పంచ్ రుద్రవరం లక్ష్మీ

మానకొండూర్, ప్రభాతవార్త :

బహుజనుల బతుకుల్లో వెలుగులు నింపిన మహాయోధుడు మహాత్మ జ్యోతిరావుపూలే అని సర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్, సోమవారం వెల్ది, వచ్చునూర్, మానకొండూర్ గ్రామాలలో మహాత్మ జ్యోతిరావుపూలే 196వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వెల్దిలో పూలే చిత్రపటానికి గ్రామసర్పంచ్ లక్ష్మీసాయికుమార్, మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, వచ్చునూర్‌లో క్రాంతికుమార్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావుపూలే ఎంతోమంది మహిళలను విద్యావంతులుగా తీర్చిన విద్యావేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రుద్రవరం పద్మప్రభాకర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జెరిపోతుల వీరేష్, నాయకులు జరిపోతుల సతీష్, బాబురావు, గంప చంద్రమౌళి, మియాపురం లక్షణాచారి, సిరిసిల్ల చంద్రయ్య, సొన్నాకుల శ్రీనివాస్, సాంబశివరెడ్డి, అంజనేయులు, ధళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.



# ఆహార పదార్థాల కల్తీ నివారణకు శాంపిల్స్ సేకరణ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలో ఆహార పదార్థాల కల్తీ నియంత్రణకై పలు దుకాణాలు, హోటల్స్ లలో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యతతో కూడిన ఆహారాలను అందించాలని, ఆహార పదార్థాల్లో కల్తీ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సేకరించిన శాంపిల్స్‌లో ఏమైన కల్తీ జరిగినట్లు నిర్ధారణ అయితే ఆట్టి షాపుల యాజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఫుడ్ సేఫ్టీ అధికారి ఆర్.అనూష, సిరిసిల్లా ఫుడ్ ఆఫీసర్ ఎం.అనూప్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఎంసీ చైర్మెన్‌కు సన్మానం

కథలాపూర్, ప్రభాతవార్త

మండల నూతన ఎఎంసీ చైర్మెన్‌గా గుండారపు సౌజన్యగంగాధర్‌లను మండలంలోని దుబూర్ గ్రామంలో రాష్ట్ర విశ్వబ్రహ్మణ సంఘ ఉపాధ్యక్షుడు కనపర్తి సత్యనారాయణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సౌజన్య మరిన్ని పదవులు అధిరోహించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాంపల్లి లింబాద్రి, సర్పంచ్ లక్ష్మీ-నర్సయ్యవిశ్వబ్రహ్మణ సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు శేఖర్, శ్రీనివాస్, కిరణ్, రాజరెడ్డి, అరుణ్ తదిరతులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి



గొల్లపల్లి,(ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. మంగళవారం రోజున గొల్లపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోమల్ల జలేందర్ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సమాజంలో అత్యధిక శాతంగా ఉన్న బలహీన వర్గాలు ఉన్నతంగా ఎదగాలని, సామాజిక,ఆర్థిక అసమానతలు ఉండకుండా అందరు చదువుకొని జ్ఞానవంతులు కావాలని అన్నారు. తెలంగాణ ఏర్పాటుతో విద్యార్థులు, నిరుద్యోగులు తమ ప్రాణాలు సైతం లెక్కచే యకుండా పోరాటం చెయ్యడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి జలేందర్, సర్పంచులు నిశాంత్‌రెడ్డి, ఎర్రవేణి రమేష్, రాగం శంకరయ్య, మార్కెట్ చైర్మన్ కంపెల్లి హను మండ్లు, వైస్ చైర్మన్ లింగారెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ మారంపెల్లి బాబు, జగిత్యాల జిల్లా ముదిరాజ్ యూత్ ఉపాధ్యక్షులు బొండ్ల నాగరాజు, జిల్లా మత్స్య శాఖ అధ్య క్షులు, కొలగాని జలేందర్, గొల్లపల్లి మండల యూత్ అధ్యక్షులు కాసాని గంగాధర్, ప్రధాన కార్య దర్శి కాళ్ల రాజయ్య, గ్రామ అధ్యక్షులు చంద్ర య్య, ఐతరవేని మల్లయ్య, కోమల్ల తిరుపతి, నాయకులు నరసాపురం రవీందర్, వెంకటేష్, చంద్రమోహన్, శ్రీనివాస్, రమేష్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## మూడేళ్ల బాలుడిపై కుక్కల దాడి

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రం చింతామణి చెరువు సమీపంలో గల ఓ ఇంటిముందు ఆడుకుంటున్న బాలుడిపై మంగళవారం కుక్కలు దాడిచేయడంతో సదరు బాలునికి తీవ్ర గాయాలయ్యాయి. మూడు సంవత్సరాల బాలుడు షణ్ముక్ తమ ఇంటి ముందు ఆడుకుంటుండగా కొన్ని కుక్కలు వీధుల్లో గుంపుగా తిరుగుతుండగా బాలుడిపై రెండు కుక్కలు దాడి చేశాయి. బాలునికి చేతికి రెండుచోట్ల, వీపు బాగాన ఒక చోట తీవ్ర గాయాలయ్యాయి. కుక్కల దాడిని గమనించిన కుటుంబ సభ్యులు కర్రతో కుక్కల్ని బెదిరించడంతో బాలుడు షణ్ముక్ ప్రాణాపాయం తప్పింది. తీవ్రంగా గాయపడిన బాలుడిని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో గత కొన్ని రోజుల నుండి కుక్కల బెడద తీవ్రంగా మారడంతో వీధుల్లో వెళ్లే ప్రయాణీకులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రతిరోజు ఉదయం వేళల్లో గాయత్రి బ్యాంకు ముందు ఓ కుక్క ద్విచక్ర వాహనాల వెంటపరిగెడుతూ వారిపై దాడికి ప్రయత్ని స్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ప్రయాణీకులు వాహనాల నుండి కిందప డిపోతున్నారు. కుక్కల బెడదను పరిష్కరించాలని స్థానికులు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మోడల్ స్కూల్ పరీక్ష హాల్ టికెట్స్ విడుదల

కొడిమ్యాల,(ప్రభాతవార్త :

మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష హాల్ టికెట్స్ విడుదల అయ్యాయని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బి.లావణ్య తెలిపారు. ఈనెల 16న ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 6వ తరగతి విద్యార్థులకు, మధ్యాహ్నం 7,8,9,10 తరగతులకు 2 గంటల నుండి 4 గంటల వరకు పరీక్ష జరుగనుందని ఆమె తెలిపారు.

## ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మహాత్మ జ్యోతి రావు పూలే 197వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పొన్నం నవీన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ హాజరై మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అందరూ మహాత్మ జ్యోతి రావు పూలేదంపతుల స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి కోలేటి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి కాస రవి, మండల ఉపాధ్యక్షులు తోట రాజ్‌కుమార్, మేడగోని శ్రీనివాస్, జంగపల్లి లక్ష్మణ్, నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గుంజపడుగు రవి, బంగారు మహేష్, బైరి సది, భూంపల్లి ఓదెలు, పెద్ద శ్రీనివాస్, గన్నవరపు రవి , గీతా గోవిందం, శ్రీనివాస్, బంగారు గట్టయ్య తదితరులున్నారు.

## జాతీయ స్థాయి సాంకేతిక పరిజ్ఞాన వేడుకలు

కొడిమ్యాల,(ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలంలోని సాంకేతిక పరిజ్ఞాన వేడుకలు నాచుపల్లి జెఎన్‌టియు వేడుకలు 12,13వ తేదిలలో జరుగనున్నాయి. ట్రిపుల్ ఈ, ఎంఈసి, సిఎస్ఈ, ఈసిఈ, ఐటి పాల్గొననున్నాయి.

## అణగారిన వర్గాలు ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే

### జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త :



జగిత్యాల జెడ్పి కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్. ఈ సందర్భంగా జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతకు గురైన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు, అతను భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కొట్లాడి ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడిన మహాత్మ జ్యోతిరావుపూలే గారి ఆశయాలను ఆచరణ నందు ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈవో రామానుజన్ చార్యులు, జెడ్పి సిబ్బంది పాల్గొన్నారు.

## అణగారిన ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జ్యోతి రావు పూలే

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



అణగారిన ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు, సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతి రావు పూలే అని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే 197వ జయంతి వేడుకలను టిబిజికెఎస్ ఆర్జీ2 కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి రావు పూలే చిత్ర పటానికి అయిలి శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళి అర్పించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం క్రీడా రత్న అవార్డు గ్రహీత కొత్తకొండ శ్రీనివాస్‌ను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు కొత్త సత్యనారాయణ రెడ్డి, దశరథం గౌడ్, ప్రభాకర్ రెడ్డి, మల్లికార్జున్, సమ్మయ్య, బేతి చంద్రయ్య, కొత్తకొండ శ్రీను, గోపాల్ రావు, జనార్దన్ రెడ్డి, రమేష్, తిరుపతి రెడ్డి, మధుసూదన్, తిరుపతి, వెంకటేశం, మహేందర్ చౌదా శ్రీను, దాసరి శ్రీను, రాకేష్ తదితరులున్నారు.

## గొల్లపల్లి ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 16

గొల్లపల్లి,(ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతికి ప్రవేశ పరీక్ష ఈనెల 16న ఆదివారం రోజున ఉంటుందని పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్‌కుమార్ తెలిపారు. ఆదర్శ పాఠశాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు మీసేవాకు వెళ్లి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొని ఆధార్‌కార్డు, హాల్ టికెట్ తీసుకొని పరీక్ష కేంద్రానికి అరగంట ముందు చేరుకోవాలని కోరారు. 6వ తరగతి పరీక్ష సమయం 10 గంటల నుండి 12 గంటల వరకు 7వ తరగతి నుంచి 10వ తరగతికి మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.

## నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సంఘం కార్యవర్గం

చందుర్తి, ప్రభాతవార్త :



వేములవాడ నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సంఘం కార్యవర్గం మంగళవారం ఎన్నికైంది. నియోజకవర్గంలో చందుర్తి, రుద్రంగి, కథలాపూర్, కోనరావుపేట, మేడిపల్లి, మండలాల్లోని నాయి బ్రాహ్మణ కమిటీ ఎన్నికైంది. వేములవాడ నియోజకవర్గ కమిటీని అధ్యక్షులుగా కోరుట్ల రమేష్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా గంగిపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులుగా సావనపల్లి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా కంది వెంకటేష , కోశాధికారిగా మర్రిపల్లి దశరథం, కార్యదర్శిగా వెలిశాల లక్ష్మణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ ఎల్లవేళలా వేములవాడ నియోజకవర్గ నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులకు అండదండగా ఉంటానన్నారు. ప్రభుత్వం పట్ల తమకు ఉన్నటువంటి హక్కులను సాధించడానికి ఎల్లవేళలా ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సలహాదారులు, అన్ని గ్రామాల నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త :


ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి అనుబంధ ఆలయం బద్దిపోచమ్మ దేవాలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు రాజన్నను దర్శించుకున్న అనంతరం బద్దిపోచమ్మను దర్శించుకోవడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఉదయాన్నే నైవేద్యాన్ని వండిన బోనాన్ని నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్ల మేళతాళాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని క్యూలైన్లలో బారులు తీరారు. భక్తులు అమ్మవారికి బోనం మొక్కుతో పాటు కల్లుసాక సమర్పించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొంది.

మెట్టుపల్లి వార్త

# కాంగ్రెస్ పార్టీ సత్యాగ్రహదీక్షను విజయవంతం చేయండి

## - దీక్షలో పాల్గొననున్న ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే

మంథని - ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ రాజ్యాంగంలోని వ్యవస్థలను ఉపయోగించుకుని ప్రతిపక్షాలు లేకుండా చేయాలనే దుశ్చర్యలను నిరసిస్తూ అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 14న మంచిర్యాల జిల్లా కేంద్రంలో సత్యాగ్రహదీక్ష చేపట్టనున్నట్లు ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలోని వ్యవస్థలను ఉపయోగించుకుని ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన విధంగా బుద్ధిచెప్పటానికి దేశవ్యాప్తంగా ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. రాజ్యాంగంలోని ప్రతి ఒక్క అంశాన్ని కాపాడుకోవటానికి అందరు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నాయకుడు భట్టివిక్రమార్కతో పాటు రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సత్యాగ్రహ దీక్షను ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్‌కాచే, జంజర్ల శేఖర్, ఆజీంఖాన్, ఎరుకల ప్రవీణ్, గోటికార్ కిషన్, కౌన్సిలర్ పెండ్రు రమసురేశ్‌రెడ్డి, లైశెట్టి రాజు, వేల్పుల రాజు, బండారి ప్రసాద్, మద్దెల రాజయ్య, తోకల మల్లేశ్, మంథని సత్యం, బూడిద శంకర్, ముస్కుల సురేందర్‌రెడ్డి, ఇందారపు అనిల్ పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిబాపూలే 196వ జయంతి వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మహాత్మ జ్యోతిబాపూలే 196వ జయంతి వేడుకలు డివిజన్ కేంద్రంతో పాటు మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో మంగళవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని 3వ వార్డులోని జ్యోతిబాపూలే విగ్రహానికి మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ పూలామాల వేసి ఘన నివాళులర్పించారు. అలాగే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి బిఎస్పి జిల్లా ఇంచార్జి పుప్పాల లింబాద్రి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే సేవలను గురించి కొనియాడుతూ ప్రతి ఒక్కరు చదువుకుంటూ ఎదగాలని చదువుతోనే బంగారు భవిష్యత్, ఉన్నత స్థాయి లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు జ్యోతిబాపూలేను ఆదర్శంగా తీసుకుని ఆయన సూచించిన మార్గంలో నడవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో సభ అధ్యక్షుడు మగ్గిడి వెంకటనర్సయ్య, పుప్పాల లింబాద్రి, మాజీ వైస్‌చైర్మెన్ బత్తుల లక్ష్మణ్, జెట్టి లింగం, యువ నాయకుడు దయ్య రఘువీర్, నరేందర్, ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్, బిఎస్పి నాయకులు బత్తుల లక్ష్మణ్, ప్రభాకర్, సురేందర్, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

**మండలంలో...**

మహాత్మ జ్యోతిబాపూలే 196వ జయంతిని పురస్కరించుకుని మెట్‌పల్లి మండలంలోని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి క్లబ్ అధ్యక్షుడు మంగళవారం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే ఆశయాల గురించి, ఆయన సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు రెండ్ల శ్రీనివాస్, రాజేందర్, గంగారెడ్డి, నరేష్, భూమయ్య, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి వన్నె తీసుకవచ్చిన మహనీయుడు జ్యోతిబాపూలే

## - ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త




భారతదేశానికి వన్నెతీసుకవచ్చిన మహనీయుడు జ్యోతిబాపూలే అలాంటి మహనీయుని ఆశయాల మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుకు సాగుతారని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో జ్యోతిబాపూలే విగ్రహాన్ని తాము ముందుండి ఏర్పాటు చేసి ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తుందన్నారు. జ్యోతిబాపూలే ఆలోచన మేరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గొప్ప రాజ్యాంగాన్ని రచించగా దానిని స్ఫూర్తిదాయకంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం రాజ్యాంగం స్ఫూర్తిని రూపుమాపే విధంగా నేడు బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసి గొప్ప సంఘసంస్కర్త పూలే అన్నారు. కులవివక్ష అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్నే ధారపోసిన మహాత్ముడు జ్యోతిబాపూలే అన్ని ఆయన కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లటానికి ప్రతి కార్యకర్త కృషిచేస్తాడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్ కాచే, జంజర్ల శేఖర్, ఆజీంఖాన్, ఎరుకల ప్రవీణ్, గోటికార్ కిషన్, కౌన్సిలర్ పెండ్రు రమ సురేశ్‌రెడ్డి, లైశెట్టి రాజు, వేల్పుల రాజు, బండారి ప్రసాద్, మద్దెల రాజయ్య, తోకల మల్లేశ్, మంథని సత్యం, బూడిద శంకర్, ముస్కుల సురేందర్‌రెడ్డి, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో వరుసగా పెరుగుతున్న దొంగతనాలు

## -తాళం వేసిన ఇళ్ళే టార్గెట్ చేస్తున్న దొంగలు
## -భయందోళనలకు గురవుతున్న ప్రజలు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలో గత కొంతకాలంగా దొంగతనాలు పెరిగిపోతున్నాయి. పనుల నిమిత్తం, శుభకార్యాల నిమిత్తం వేరే ఊళ్లకు వెళ్తున్న ఇళ్ళను టార్గెట్ చేసి దొంగలు తమ చేతి వాటం చూపి దొరికినకాడికి దోచుకుపోతున్నారు. ఇట్టి వరుస దొంగతనాలపై ప్రజలు భయందోళనలకు గురవుతున్నారు. మెట్‌పల్లి డివిజన్ కేంద్రంలోనే ఇలా దొంగతనాలు జరుగుతున్న పోలీసులు వరుస దొంగతనాలను అరికట్టడంలో ఎందుకు విఫల మవుతున్నారో...అని ప్రజలు గుసగుసలాడుతున్నారు. గత కొంత కాలంగా పట్టణంలోని పలు ఏరియాలలో తాళం వేసి ఉన్న ఇళ్ళ తాళాలు పగులగొట్టి దొంగలు దొంగతనాలకు పాల్పడుతూ సవాల్ విసిరుతున్నారు. వ్యాపార సంస్థలతో పాటు ఇళ్ళల్లో దొంగలు అదును చూసి ఎలాంటి క్లూ వదలకుండా దొంగతనాలు చేస్తుండడం చూసి ప్రజలు నివ్వరపోతున్నారు. ఇటీవల పట్టణంలోని రహదారి పక్కన గల వ్యాపార సంస్థల్లో వేకువ జామున షాపుల తాళాలు పగులగొట్టి చేతికి అందిన కాడికి నగదును, సామాగ్రిని దోచుకు పోయారు. పట్టణంలో దొంగతనాలు పెరిగిపోతుండడం పట్ల పోలీసులు గస్తీ కాచి దొంగలను పట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పట్టణంలో ఏరియాలలో కొందరు ఎక్కడి నుండో వచ్చి ఏదో ఒకటి చిరు వ్యాపారం పేరుతో అమ్మకం జరుపుతూ ఉదయం నుండి సాయంత్రం వేళ వరకు తిరిగి తాళం వేసి ఉన్న ఇళ్ళను గుర్తించి అక్కడే చాలా సేపు సమయం గడుపుతూ అమ్మకం పేరుతో ఆయా వార్డులలోని ఇళ్ళలోకి వస్తూ వారికి కావాల్సిన సమాచారం తెలుసుకుని వెళ్తున్నారు. రాత్రి వేళలలో అదును చూసి దొంగతనాలకు వచ్చి తమ చేతి వాటం చూపించి దొంగతనాలు చేస్తున్నారు. శుభకార్యాల నిమిత్తం, వ్యాపారం నిమిత్తం ఇళ్ళల్లో, షాపుల్లో ఉంచిన నగదు, అభరణాలను దొంగలు దోచుకోవడంతో ప్రజలు, వ్యాపారస్తులు ఆవేదనకు గురవుతున్నారు. కొందరైతే ఎంతో కష్టపడి పెళ్ళి నిమిత్తం దాచుకున్న బంగారు, వెండి అభరణాలు దొంగతనంకు గురవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో బాధపడుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు పక్కాగా పెట్రోలింగ్ నిర్వహించి తగు అవగాహనాలు కల్పించి దొంగలను పట్టుకుని ప్రజలకు దొంగల రక్షణ, దొంగతనాల నుండి ఊరట కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

**హైదరాబాద్ వెళ్ళొచ్చే సరికి ఇంట్లో చోరీ....**

పట్టణంలోని రాంనగర్‌లో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది. ఎస్సై కథనం ప్రకారం..రాంనగర్‌కు చెందిన తులసీరాం పని నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్ళి తిరిగి ఇంటికి వచ్చే సరికి తాళం పగులగొట్టి ఉండడాన్ని గమనించాడు. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉంది. అందులోని 4 తులాల బంగారంతో పాటు 12 తులాల వెండి అభరణలు, 22వేల నగదును దొంగలు దొంగతనం చేసినట్లు గుర్తించాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మెట్‌పల్లి వయా జన్నారం మీదుగా హైదరాబాద్ బస్సు ప్రారంభం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి నుంచి ఖనాపూర్, కడెం, లక్సెట్టిపేట, కరీంనగర్ మీదుగా హైదరాబాద్ వరకు నేడు నూతన బస్సు సర్వీసును కరీంనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ప్రారంభిస్తున్నట్లు మెట్‌పల్లి ఆర్టీసి డిపో మేనేజర్ వేదావతి తెలిపారు. ఈమేరకు మేనేజర్ మాట్లాడుతూ మెట్‌పల్లి నుండి ప్రతిరోజు సాయంత్రం 6.45కు ప్రారంభమై కడెం వద్ద 20ని.లు పాటు ఆగి మళ్ళీ రాత్రి 8.15ని.లకు బస్సు ప్రారంభమై మర్నాడు తెల్లవారు జామున 4గం.లకు హైదరాబాద్‌కు చేరునున్నట్లు తెలిపారు. మళ్ళీ రాత్రి 10గం.లకు హైదరాబాద్‌లో ప్రారంభమై మర్నాడు ఉదయం 6గం.లకు కడెం ఆ తరువాత అక్కడి నుంచి సుమారు 7.05ని.లకు మెట్‌పల్లికి చేరునున్నట్లు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన మక్కల చిన్న ఎల్లయ్య(70) అనారోగ్యంతో మృతి చెందగా గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో మంగళవారం రూ.10వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజనర్సయ్య, వార్డు సభ్యుడు గుగ్లావత్ జహింద్, ఎంపిటిసి గుగ్లావత్, భూమి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరానిన పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

పట్టణంలోని 23వ వార్డులో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే స్పందన ఎలా ఉందని, రోజుకు ఎంత మంది కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారాని అడిగి తెలుసుకున్నారు. కంటి వెలుగు కార్యక్రమం సూపర్‌వైజర్ సందీప్, వైద్యులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలని పరామర్శించిన డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని వేగురువల్లి గ్రామానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయుడు రంగయ్య, నెలవేని అనిల్ అనే యువకుడు ఇటీవల మృతి చెందగా, సోమ వారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మృతుల కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. వీరి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీంద్రచారి, రామిడి తిరుపతి, వరహాల చారి, మండల కో-ఆర్డినేటర్ గసికంటి సంపత్, చర్లపల్లి నరసయ్యగౌడ్, భరత్‌గాంధీ, గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో సత్యగ్రహ దీక్ష

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాహుల్ గాంధి చేసిన భారత్ జోడో యాత్రలో ప్రజల అదరణ చూసి కేంద్ర ప్రభుత్వం బిజేపి కక్ష పూరితంగా పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేశారని గాంధీ పంచాయితీరాజ్ సంఘటన్ రాష్ట్ర అద్యక్షుడు సిద్దేశ్వర్ అన్నారు. మంగవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సత్యాగ్రహ్ దీక్షను జిల్లా అధ్యక్షుడు అది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ భారత్ దేశం ప్రజలందరు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలియాజేయడాన్ని బిజేపి ప్రభుత్వం ఓర్వలేక రాహుల్ గాంధీపై కేసులను నమోదు చేసి పార్లమేంట్ సభ్యత్వం రద్దు చేయడం ప్రజాస్వామాన్ని కూని చేయడం అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు అది శ్రీనివాస్ మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వం కార్పోరేట్లకు అదాని అంబాని వంటి వాళ్లకు పెంచి పోషిస్తున్నారని అన్నారు. బిజేపి వ్వవహరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను దేశ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాబోయే కాలంలో బిజేపి ప్రభుత్వం గుణ పాఠం చేప్పడం కాయం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, బిసి సెల్ అధ్యక్షుడు కుస రవీదర్, కాముని వనిత, శ్రీనాథ్, సూర దేవరాజ్, చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్, కనకయ్యా, నర్సయ్యా, శ్రీనివాస్, రమేష్, చోటు, సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# సామాజిక దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం స్పూర్తి దాయకం

**-జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల అభ్యన్నతికి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు జ్యోతిరావు పూలే అని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ అన్నారు. జ్యోతి రావుపూలే 197 జయంతి సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయంలో జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యన్నతికి వారి విద్యాభివృద్ధికి కోసం కృషి చేసిన గొప్ప సంస్కర్త మానవాతవాది పూలే అన్నారు. కుల లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్యా అందాలని విద్య ద్వారనే బలహీన వర్గాల సామజికంగా అర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారని అన్నారు. పూలే అశయ సాధనకు ప్రభుత్వం కృషి చేస్తుందని, గురుకులాలు ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యతతో విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిడిసి చైర్మన్ గుడూరి ప్రవిణ్,



మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, గడ్డం నర్సయ్యా, బిసి అభివృద్ధి అధికారి మోహన్ రావు, జిల్లా రవాణ శాఖ అధికారి కొండల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే అశయ సాదనకు కృషి చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జ్యోతి రావు పూలే అశయ సాధనకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అది శ్రీనివాస్ అన్నారు. సోమవారం జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా రగుడు జంక్షన్‌లో జ్యోతిరావు చిత్ర పటానికి పూల మాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షడు మాట్లాడుతూ అడపిల్లలకు చదువు నేర్చుకోవాలని తన భార్యకు చదువు నేర్పించి పేదలకు చదువు అందించిన మహానీయుడు జ్యోతిరావు అన్నారు. ప్రతి ఒక్కరు తన అశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షడు కుస రవీందర్, సంగీతం శ్రీనివాస్, నాగుల సత్యనారయణ, శ్రీనాథ్, కాముని వనిత, స్వరుప, సూర దేవరాజ్, అకునూరి బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం

ముస్తాబాద్, ప్రభాతవార్త :



బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం సిరిసిల్ల జిల్లాలోనే మొదటగా ముస్తాబాద్ మండలంలో చేపట్టడం ఆనందంగా ఉందని ఎంపీపీ జనగామ శరత్‌రావు అన్నారు. సుమారు అయిదు నుండి ఆరు వేల మంది ప్రజలు, కార్యకర్తలతో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులంతా ఆత్మీయ సమ్మేళనంతో పండగ వాతావరణంలో వనభోజనాలకు వెళ్లినట్లుగా ఉండేలా కార్యక్రమం ఏర్పాటు చేశామని కేటిఆర్ సమక్షంలో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## పార్టీ నాయకులంతా కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సంక్షేమం, కార్యక్రమాలు, అభివృద్ధి ఫలాలు గూర్చి ప్రజలు పార్టీ కార్యకర్తలతో కలిసి చర్చించుకుని భవిష్యత్తులో ఇంకా ఎలంటి కార్యక్రమాలతో బంగారు తెలంగాణ దిశగా ముందుకు వెళ్లనున్నామో అనే అంశాలపై బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులైన ప్రజలతో, పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాన్ని వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటిఆర్ సమక్షంలో నిర్వహించనున్నందున అందరం కలిసికట్టుగా పనిచేసి సమ్మేళనాన్ని విజయవంతం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, గూడూరి ప్రవీణ్, జడ్పీటీసీ గుండం నర్సయ్యా, కల్వకుంట్ల గోపాల్‌రావు, అక్కరాజు శ్రీనివాస్, సందుపట్ల అంజిరెడ్డి, బొంపెల్లి సురేందర్‌రావు, విజయరామారావు, కిషన్‌రావు, కట్టబాపురావు, సర్వర్ పాషా, శాదుల్ హుస్సేన్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో మూడు రోజుల క్రితం దూలం పర్షరాములుగౌడ్ గుండెపోటుతో అకాల మరణం చెందగా వారి కుటుంబం తీవ్ర దిగ్ర్భాంతికి లోనయ్యారు. మరణించిన పర్శరాములు వ్యాయామ ఉపాధ్యాయుడు దూలం లక్ష్మీనారాయణకు సోదరుడు కావడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి ముస్తాబాద్ పట్టణానికి వచ్చి వారి కుటుంబీకులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబానికి చెందిన వారి పెద్ద కూతురు చదువుతు బాధ్యత తాను స్వయంగా చూసుకుంటానని ఆపదలో ఆ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వేముల రవీందర్‌గౌడ్, మండల పీఆర్‌టియుఎస్ అధ్యక్షులు వెల్మల బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శివశంకర్, వర్గల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, తోటి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త :

మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు మంగళవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. జ్యోతిబాపూలే జయంతి పురస్కరించుకొని మండల పరిధిలోని మల్లారెడ్డిపేట గ్రామంలో గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్ష హన్మాండ్లు, ముదిరాజ్ సంఘం నాయకులు లక్ష్మణ్, రమేష్, నర్సింలు, దేవేందర్, సుతారి బాలవ్వ, పిట్ల శ్రీమతి రమేష్‌బాబు తిరుపతి తదిరతులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చందుర్తి, ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలం అనంతపల్లి గ్రామంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని మంగళవారం జడ్పీటీసీ నాగం కుమార్, సర్పంచ్ దేవేంద్రతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని నిరుపేదలు ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరగోని రమేష , శ్రీనివాస్, తిరుపతి, మోహన్, వెంకటి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నాగంపేటలో జ్యోతిబాపూలే విగ్రహావిష్కరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త :

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే జయంతి పురస్కరించుకుని గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో నెలకొల్పిన జ్యోతిబాపూలే విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరించారు. గ్రామశాఖ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రంగు దేవయ్య అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. జయంతిని పురస్కరించుకుని జ్యోతిబాపూలే విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరూ వారి అడుగుజాడల్లో కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దోమకొండ లక్ష్మి, ఎంపిటిసి మెరుగు నాగభూషణం, ముదిరాజ్ సంఘం నాయకులు కంకణాల దేవయ్య, కార్యదర్శి రంగు దేవయ్య, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు లక్కిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రమేష్, నాయకులు దేవేందర్, పిట్ల శ్రీమతిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం స్ఫూర్తిదాయకం

- అణగారిన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి

- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు జ్యోతిరావు పూలే అని అతని జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు.మంగళవారం మహాత్మా జ్యోతిరావుపూలే 197వ జయంతి వేడుకలను జగిత్యాల పట్టణంలోని కలెక్టరేట్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సాయిబాబా నేతృత్వంలో జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత,మకరంద్‌లతో కలిసి జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్,జిల్లా చైర్‌పర్సన్ దావ వసంత,మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ జిల్లా చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ కుల,లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని,విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారని అన్నారు.అంటరానితనం,బాల్య వివాహాలను వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అని ఆమె అన్నారు.మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రిబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని అన్నారు.సమాజ పునర్నిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.పూలే ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున గురుకులాలు ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందిస్తుందన్నారు.బలహీన వర్గాలకు అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్,జిల్లా చైర్‌పర్సన్ దావ వసంత తెలిపారు.వెనుకబడిన బడుగు,బలహీన వర్గాలు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని విద్య,ఉద్యోగ,ఆర్థిక రంగాలలో మరింతగా ఎదగడమే పూలే గారికి నిజమైన నివాళులు అని జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ జిల్లా చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు.ఆయన జీవితమే సందేశం:అదనపు కలెక్టర్లు జిల్లా అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్ మాట్లాడుతూ దేశంలోని వెనుకబడిన వర్గాలతో పాటు నిమ్నజాతుల కోసం పోరాటం చేసి విజయం సాధించిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. వర్ణ,కుల,లింగ,వివక్షపై పోరాడి ప్రజలను చైతన్య పరిచారని అన్నారు. జ్యోతిరావుపూలే గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది అని వారి సేవలను భారతదేశం స్మరించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ డా.గొల్లపల్లి చంద్రశేఖర్‌గౌడ్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, జ్యోతిరావుపూలే జయంతి ఉత్సవ సమితి కన్వీనర్ హరి అశోక్ కుమార్, ముసిపట్ల లక్ష్మీనారాయణ,బ్రహ్మండబేరి నరేష్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సమితి కన్వీనర్ చింతల గంగాధర్,రాష్ట్ర కార్యదర్శి,సమితి కన్వీనర్ గాజుల నాగరాజు, రాష్ట్ర నాయకులు, కన్వీనర్, కొక్కు గంగాధర్, ఈశ్వరయ్య, రాంచందర్, భూమి రమణ,బండారి విజయ్, తదితరులు పాల్గొన్నారు.






# అగ్ని ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

- పెద్దపల్లి అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అగ్ని ప్రమాదాల నియంత్రణకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని, అగ్ని ప్రమాదాల నివారణకు పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ప్రగతి నగర్‌లోని శ్రీ అమృత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక సిబ్బంది తనిఖీలు నిర్వహించి, ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఏర్పాటు చేసిన జాగ్రత్తలను పరిశీలించారు. వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అగ్ని ప్రమాదాల నియంత్రణకు పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి పట్టణంలోని ఆసుపత్రులు, పాఠశాలలు, ముఖ్యమైన వాణిజ్య సంస్థలలో తనిఖీలు నిర్వహించి, అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పరిశీలిస్తూ సంబంధిత వారికి జాగ్రత్తలను వివరించడం జరిగిందని తెలిపారు. అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన పరికరాలు



నిబంధనల మేరకు ఆసుపత్రిలో అందుబాటులో ఉంచుకోవాలని, అగ్ని ప్రమాదాల నేపథ్యంలో వాటిని వినియోగించాల్సిన తీరుపై అక్కడి సిబ్బందికి అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి స్టేషన్ అగ్ని మాపక సిబ్బంది ఎండిసి రాజుద్దీన్, జి.శ్రీనివాస్, బి.శ్రావణ్ కుమార్, పి.నరేందర్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ఇళ్ల స్థలాల కోసం పోరాటం

**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని జంబిగద్దె ప్రాంతంలోని సంగె రోడ్డు ప్రక్కన సర్వే నెంబర్ 922, 923లలో గల 47ఎకరాల ప్రభుత్వ భూమిలో వందలాది మంది ఇళ్లు లేని నిరుపేదలతో కలిసి ఇళ్ల స్థలాల కోసం మంగళవారం పోరాటం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలు పట్టణంలో వేల మంది ప్రజలు ఉన్నారని, వారందరికీ 100గజాల స్థలం కేటాయించే విధంగా సీపీఎం పార్టీ అండగా ఉటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష 70వేల గుడిసెలు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఇళ్లు లేని పేద ప్రజల చేత వేయిండం జరిగిందన్నారు. అందులో 90వేల ఇళ్లకు ప్రభుత్వ పట్టాలు, మీటర్ కనెక్షన్, ఇవ్వడం జరిగిందని, ఇళ్లు కట్టుకోవడానికి రూ 3లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కన్వీనర్ తిరుపతినాయక్ మాట్లాడుతూ పట్టణంలో వందల ఎకరాల భూమి రియల్ ఎస్టేట్ కబ్జాకు గురైందని, ప్రస్తుతం జరుగుతున్న ఇళ్ల పోరాట స్థలాల్లోని ప్రభుత్వ భూమిని పేదల ప్రజలకు కేటాయించాలని, జిల్లా నాయకత్వంలో వందలాది మందితో గుడిసెలు వేయించామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇందూరి సులోచన, చౌదరి, రాజలింగు, రమేష్, ఎల్లన్న, లక్ష్మవత్ మహిపాల్ నాయక్‌లతో పాటూ పలువురు పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్న సన్నిధిలో భక్తుల సందడి



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు కొండపైకి రావడంతో పై జంక్షన్ తో పాటు పార్కింగ్ స్థలాలలో వాహనాల రద్దీ ఏర్పడింది. పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడం వల్ల ఆలయంలోని క్యూలైన్లు నిండిపోవడంతో పాటు శ్రీ స్వామివారి దర్శనానికి సుమారు గంట సేపు పట్టింది. ఉదయం 6 గంటల నుండి ఆలయంలో కొనసాగిన రద్దీ, మధ్యాహ్నం ఎండల వేడి వలన తగ్గిపోగా తిరిగి సాయంత్రం 6 నుండి భక్తులు శ్రీ స్వామివారి దర్శనానికి క్యూలైన్‌లో వేచి ఉన్నారు. కాగా భక్తుల రద్దీ మూలంగా ఆలయంలో ఎప్పటికప్పుడు అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# బోర్ బావులకు భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద కబరస్తాన్ వద్ద బోర్‌వెల్ లు వేయడానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కాగా మంగళవారం ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, సర్పంచ్ నీల కుమార్, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు నరహరి, తిరుపతి రెడ్డితో పాటు వ్యవసాయ అధికారి గణేష్, ఏఈవోలు మమత, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభం చేసిన ఎమ్మెల్యే దాసరి

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** కాల్వశ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామంలో ప్రభుత్వ బడులను బలోపేతం చేయడమే కేసీఆర్ లక్ష్యం అని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కిష్టంపేట గ్రామంలో మన ఊరు,మన బడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన (ఎంఎంబి నిధుల ద్వారా 11.6 లక్షలు) పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మన ఊరు మనబడి కార్యక్రమం చేపట్టి పాఠశాలలో మౌళిక వసతులు కల్పించడంతో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు రేపటి విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాయన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. కేసీఆర్ ఆలోచన విధానాలకు అనుకూలంగా ప్రజలంతా వెన్నంటి ఉండాలన్నారు. సమావేశానికి ముందు గ్రామంలో (ఎస్‌డిఎఫ్ ద్వారా 10 లక్షలు,ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 5 లక్షలు) సీసీ రోడ్‌ని ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్,జడ్పీటిసి వంగళ తిరుపతిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజకొమురయ్య, రైతు సమితి మండలాధ్యక్షుడు నిదానపురం దేవయ్య,వైస్ చైర్మన్ కామిడి సంధ్య వెంకట్‌రెడ్డి,మాజీ ఎంపీపీ చైర్మన్ రామచంద్రారెడ్డి,యూత్ మండలాధ్యక్షుడు నూనెటి కుమార్,సర్పంచ్ కాసర్ల తిరుపతి,ఉపసర్పంచ్ పల్లెర్ల రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు సురేష్, రైతు సమితి గ్రామ కో ఆర్డినేటర్ దానవేన రవి,బిఆర్ఎస్ నాయకులు మ్యాదగోని తిరుపతి,చిక్కుల సాంబయ్య, సత్యనారాయణ, మ్యాదరి సదయ్య, పురుషోత్తం రవి,శ్రీనివాస్, రామస్వామి, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాంతీయ పార్టీలాగా కాంగ్రెస్ పార్టీలో టికెట్ల పంపిణీ ఉండదు

- కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం తథ్యం - ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** ప్రాంతీయ పార్టీల మాదిరిగా కుటుంబానికి నచ్చినవారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చే సంస్కృతి జాతీయ పార్టీ కాంగ్రెస్‌లో ఉండదని కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే టికెట్ కోసం ఒక పద్ధతి ప్రకారం కేటాయిస్తారని స్క్రీనింగ్‌కమిటీ నిర్ణయం మేరకు ఆయా రాష్ట్రాల పిసిసి, సిఎల్‌పి నాయకుల నిర్ణయం మేరకు టికెట్‌కేటాయింపులు ఉంటాయని ఈ పద్ధతిలోనే కర్నాటక రాష్ట్రంలో మే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు టికెట్లు అధిష్టానం కేటాయిస్తుందని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మే నెలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి గత మూడురోజుల నుండి ఢిల్లీలో స్క్రీనింగ్ కమిటీ సమావేశాలు జరుగుతున్నాయని ఈ కమిటీలో సీనియర్ నాయకులు మాజీ ముఖ్యమంత్రులు ఉంటారని వారి నిర్ణయంతోపాటు రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు, సిఎల్‌పి నాయకుని సూచనల మేరకు ఏఐసిసి అధ్యక్షుడు నిర్ణయం తీసుకుంటాడని ఆయన తెలిపారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పక్షాన తాను కర్నాటకరాష్ట్రంలో పర్యవేక్షకునిగా ఉన్నానని తాను క్షేత్రస్థాయిలో పరిస్థితి గురించి అధిష్టానానికి కేవలం సూచనలు మాత్రమే ఇస్తానని తాను టికెట్ నిర్ణయించే స్థానంలో లేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి చెందిన పిసిసి, సిఎల్‌పి నాయకులు టికెట్ల రేసులు ఉన్న వారిపేర్లను అధిష్టానానికి పంపిస్తే అధిష్టానం ఏర్పాటు చేసే స్క్రీనింగ్ కమిటీ ముందుకు అభ్యర్థుల జాబితాను పంపించగా వారు దానిని క్షుణ్ణంగా పరిశీలించి వారి విజయావకాశాలు ఏవిధంగా ఉన్నాయి వారి బ్యాక్‌రౌండ్ ఏవిధంగా ఉందో పూర్తిస్థాయిలో తెలుసుకున్న తరువాత టికెట్ నిర్ణయాన్ని వారు అధిష్టానికి తెలుపుతారని అప్పుడే పార్టీ అధిష్టానం అసమ్మతి నాయకులను బుజ్జగించి గెలిచే వారికి టికెట్లను ప్రకటిస్తుందన్నారు. ఈ మేరకే పిసిసి అధ్యక్షుడు బిఫాంలు ఇవ్వటం జరుగుతుందన్నారు. దీనిలో పర్యవేక్షకునిగా తనవంతుగా కేవలం



సలహాలు, సూచనలుమాత్రమే ఉంటాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఒక ప్రణాళిక బద్ధంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని ప్రాంతీయ పార్టీ లాగా ఒకరిద్దరు చెపుతే టికెట్లను కేటాయించటం జరుగదన్నారు. ఇదే ప్రక్రియ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ వ్యవహరిస్తుందన్నారు. ఈ విషయం తెలియని కొంతమంది మూర్ఖులు ఇష్టారాజ్యంగా మాట్లాడుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ కర్నాటక రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో 125-130 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంటుందన్నారు. ప్రస్తుతం కర్నాటకలో అప్రజాస్వామ్యపద్ధతిలో బిజెపి అధికారంలోకి వచ్చిందని వచ్చే ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దీనిపైన కాంగ్రెస్ పార్టీ తగిన విధంగా ప్రచారాన్ని చేపట్టి ముందుకు సాగుతుందన్నారు. కర్నాటకలో బిజెపి పాలనతో ప్రజలు విసిగి పోయారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చటం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్‌కాచే, జంజర్ల శేఖర్, ఆజీంఖాన్, ఎరుకల ప్రవీణ్, గోటికార్ కిషన్, కౌన్సిలర్ పెంద్రు రమనురేశ్‌రెడ్డి, లైశెట్టి రాజు, వేల్పుల రాజు, మంథని సత్యం, మార్కాక నిహారిక, బండారి ప్రసాద్, బూడిద శంకర్, ముస్కుల సురేందర్‌రెడ్డి, ఇందారపు అనిల్ పాల్గొన్నారు.

## అణగారిన వర్గాలు ఆశాజ్యోతి

# మహాత్మా జ్యోతిరావు పూలే

- జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల జెడ్పి కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.ఈ సందర్భంగా జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతకు గురైన బడుగు,బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి,వారి హక్కుల కోసం పోరాడి,సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు,అతను భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కొట్లాడి ప్రజానీకం కోసం,పేద,అణగారిన,అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడిన మహాత్మ జ్యోతిరావుపూలే గారి ఆశయాలను ఆచరణ నందు ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈవో రామానుజన్ చార్యులు,జెడ్పి సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివి

- ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్



**హుజూరాబాద్, ప్రభాతవార్త :** మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివని ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అంటరానితనం, కుల వివక్షపై ఆయన పోరాటాలు చేశారని అన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించేవారని తెలిపారు. వితంతు వివాహాలను ప్రోత్సహించేవారని, బాలహత్య ప్రతి బంధక్ గృహాన్ని స్థాపించి వితంతువులైన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచిన మహనీయుడని తెలిపారు. మహాత్మ జ్యోతి రావు పూలే యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్ తాళ్ళపల్లి శ్రీనివాస్, వర్ధినేని రవీందర్‌రావు, సొల్లు బాబు, పాక సతీష్, కొలిపాక సమ్మయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**సైదాపూర్‌లో...** సైదాపూర్ మండలంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘననివాళ్ళర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ... మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శనీయుడని అన్నారు. కుల వివక్షపై పోరాటాలు చేసిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందాలంటే విద్య తప్పనిసరి అని భావించేవారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సారాబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ బిల్ల వెంకట్‌రెడ్డి, తహశీల్దార్ బావుసింగ్, ఎంపిడివో పద్మావతి, ఎస్ఐ జన్ను ఆరోగ్యం, మాజీ ఎంపిపి పొడిశెట్టి వెంకట్రాజం, సర్పంచ్‌లు చందా శ్రీనివాస్, కాయిత రాములు, రేగుల సుమలత - అశోక్, బర్మావత్ అక్షయ - శ్రీనివాస్, ఎంపిటిసి ఒడెలు తదితరులు పాల్గొన్నారు.



# మహనీయుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలి

- సమాజం మేలుకొలుపు కోసమే తామ తాపత్రయం
- జడ్పీ చైర్మన్ పుట్ట మధు



**మంథని రూరల్ - ప్రభాతవార్త:** మహనీయుల స్ఫూర్తితో సమాజంలో ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని దానికోసం తాము నిరంతరం తాపత్రయ పడుతున్నామని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మంగళవారం మండలంలోని గుంజపడుగు గ్రామంలో పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మాజ్యోతిబాపూలే, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు పూలే, అంబేడ్కర్ మన భవిష్యత్తు తరాల కోసం గొప్పగా ఆలోచన చేశారని వారి త్యాగఫలితంగానే నేడు అనేక ఫలాలు పొందుతున్నారు. అట్టడుగు వర్గాలకు అక్షరజ్ఞానంతోనే విజ్ఞానం ఆలోచన వస్తుందని అన్ని వర్గాలవారికి అక్షరజ్ఞానం నేర్పించిన మహనీయుడు పూలే అన్నారు. ఆనాటి మహనీయుల చరిత్ర తెలుసుకోకపోవటంతోనే నేడు అనేక అనర్థాలు వస్తున్నాయని అన్నారు. మంథని నియోజకవర్గంలో 40ఏండ్ల కుటుంబ పాలనలో కేవలం ఒకే విగ్రహాన్ని ఏర్పాటు చేశారని తాము అధికారంలోనికి వచ్చిన తరువాత నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవటం జరిగిందన్నారు. మంథని ప్రాంతంలోని పేదబిడ్డల ఆకలి తీర్చాలని, వారికి పెండ్లిళ్ల చేయాలని, చదువులు చెప్పించాలని తాను నిరంతరం తాపత్రయ పడుతానని దీనిలో భాగంగానే గతంలో సామూహిక వివాహాలు చేయించటం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు గతానికి ప్రస్తుతానికి వ్యత్యాసం పైన చర్చించాలన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే గొప్పలు చెప్పుకోవటమే సరిపోతుందని దానిని ఆచరణలో తీసుకవచ్చేది లేదన్నారు. 30ఏండ్ల క్రితం మంథనికి డిగ్రీ కళాశాల వస్తే భవననిర్మాణానికి మరో 20ఏండ్లు పట్టిందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కుర్చీలు, బెంచాలు ఏర్పాటు చేసిన ఘనత మాకేదక్కుతుందన్నారు. ఆవిష్కరణకుముందు గుంజపడుగు బస్టాండ్ నుండి డప్పుచప్పుళ్లతో ర్యాలీగా వచ్చి విగ్రహాలను ఆవిష్కరించారు. విగ్రహాల ఏర్పాటుకు కృషిచేసిన కమిటీ సభ్యులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి, మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కమిటీ సభ్యులు బొగె విజయ్‌కుమార్, దేవళ్ల విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ రాధమ్మ, పెండెం రాజేశ్, నాయకులు తగరం శంకర్‌లాల్, ఆకుల కిరణ్, ఏగోలపు శంకర్‌గౌడ్, ఆరెపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**మంథనిలో పూలే విగ్రహానికి జడ్పీ చైర్మన్ నివాళులు..:** మహాత్మాజ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని మంగళవారం జ్యోతిరావు పూలే విగ్రహానికి జడ్పీ చైర్మన్ పుట్ట మధు పూలమాలల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన పూలే చూపి మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంపిపి కొండ శంకర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, బత్తుల సత్యనారాయణతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**గ్రంథాలయంలో...** జ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని గ్రంథాలయంలో సంస్థ డైరక్టర్ గుడిసె గట్టయ్య ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం అధికారులు, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

# సత్యాగ్రహ దీక్షను జయప్రదం చేయండి

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** మంచిర్యాలలో ఈ నెల 14న జరిగే సత్యాగ్రహ దీక్షను జయప్రదం చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పిలుపునిచ్చారు. గోదావరిఖని దుర్గానగర్‌లోని లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్య కర్తల అత్యవసర, భవిష్యత్ కార్యాచరణ సమావేశంలో భాగంగా ఆయన మాట్లాడారు. మంచిర్యాలలో జరిగే సత్యాగ్రహ దీక్షకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమానికి భారీ ఎత్తున నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన నాయకులు, మధిర ఎమ్మెల్యే బట్టి విక్రమార్క రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న పాదయాత్రలో భాగంగా పెద్దపల్లి నియోజక వర్గంలో పర్యటిస్తున్న సందర్భంగా వారికి ఘన స్వాగతం



పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత దేశపు మొట్టమొదటి స్త్రీ వాది మహాత్మ జ్యోతి రావు పూలే

**- ఘనంగా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు**



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

భారత దేశపు మొట్టమొదటి స్త్రీ వాది, స్త్రీ అభ్యున్నతి కోసం, వారికి విద్యను అందించేందుకు కృషి చేసిన మహానీయుడు మహాత్మ జ్యోతి రావు పూలే పలువురు వక్తలు అన్నారు. గోదావరిఖని పట్టణంలో మహాత్మ జ్యోతి రావు పూలే 197వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.

**మహానీయుల జయంత్యుత్సవ కమిటీ ఆధ్వర్యంలో...**

మహానీయుల జయంత్యుత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హాజరయ్యారు. స్థానిక రాజేష్ థియేటర్ సమీపంలోని పూలే విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జ్యోతి రావు పూలే ఒక సామాజిక విప్లవకారుడు, ఆర్థిక విప్లవకారుడు, సంస్కృతిక విప్లవ కారుడని కొనియాడారు. కార్యక్రమంలో ఎసిపి గిరి ప్రసాద్, మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మూల విజయారెడ్డి, టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, మధ్యప్రదేశ ప్రభుత్వ కార్యదర్శి పరికిపండ్ల నరహరి, కార్పొరేటర్లు కలువల శిరీష సంజీవ్, మంచికట్ల దయాకర్, కో ఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్ గౌడ్, ఉత్సవ కమిటీ నాయకులు బొంకూరి మధు, మాదాసు రామ్మూర్తి, మైస రాజేష్, కొంకటి లక్ష్మణ్, వడ్డెపల్లి శంకర్, కాంపల్లి సతీష్, అందె సదానందం తదితరులున్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

కాంగ్రెస్ బిసి సెల్ ఆధ్వర్యంలో స్థానిక దుర్గానగర్‌లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వేడుకలకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో అంటరానితనం, కులవివక్షకు వ్యతిరేకంగా ఈ సమాజంలో బడుగు, బలహీన వర్గాల చైతన్యం అవసరమని ఆనాడే గ్రహించి అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డ మహోన్నత వ్యక్తి పూలే కొని కొనియాడారు. బిసి సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు గట్ల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, పెద్దెల్లి ప్రకాష్, గాదం విజయానంద్, ఈదునూరి హరిప్రసాద్, తిప్పారపు శ్రీనివాస్, ఎండి.రహీం తదితరులున్నారు.

**బిసి అసోసియేషన్ ఆధ్వర్యంలో...**

జిడికె 2వ ఇంక్లయిన్ బిసి ఫిట్ సెక్రటరీ మధుబాబు ఆధ్వర్యంలో, జిడికె 11వ గనిలో బిసి ఫిట్ సెక్రటరీ కడారి కుమారస్వామి, జిడికె 1వ ఇంక్లయిన్‌లో బిసి ఫిట్ సెక్రటరీ చెరుకు శ్రీనివాస్, జిడికె 2ఎలో చుక్క శ్రీనివాస్, ఓసిపి 5లో చిందం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. జిడికె 1 సిఎస్‌పిలో బూర జగన్మోమహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.

అదేవిధంగా టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గాజుల రమేష్, జక్కం కవిత, పొన్నం రజిత, గుండ్ల అనిల్ కుమార్, జి.అఖిల వర్మ, మాటేటి లక్ష్మి, సుగుణ, రజిత, సరస్వతీ, రాజేశ్వరీ, కనకమ్మ, లక్ష్మి తదితరులున్నారు.

## చందుర్తిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండల కేంద్రంలో ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. అలాగే వాహనాల తనిఖీ కూడా నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు జరిమానాలు విధించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల కాగితాలు, ఇన్సూరెన్స్, హెల్మెట్, నెంబర్ ప్లేట్ ఉంచుకోవాలన్నారు. లేకుంటే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని కోరారు.

## మండల కేంద్రంలో జోనయతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు కృషిచేయాలి

**- మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల రాష్ట్ర వైస్ చైర్మన్ దుబ్బాక రమేష్**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండల కేంద్రంలోని తాడూరు చౌరస్తాలో బడుగు బలహీన అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మండల ఎంపీపీ పడగల మానస, స్థానిక ప్రజాప్రతినిధులకు మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి ఉత్సవాల రాష్ట్ర వైస్ చైర్మన్ దుబ్బాక రమేష్ విన్నవించారు. ఈ సందర్భంగా దుబ్బాక రమేష్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే యావత్ సమాజానికి దిశా నిర్దేశం చేసిన గొప్ప మహనీయుడని అన్నారు. మండల కేంద్రంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేస్తే యువతకు ఆదర్శంగా ఉంటుందని తెలిపారు. ఈ మేరకు ఎంపీపీ పడగల మానస, స్థానిక ప్రజాప్రతినిధులు విగ్రహ ఏర్పాటుకు కృషిచేస్తామని సానుకూలంగా స్పందించారు.

## గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ద్వితీయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయండి

**- మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ - సంఘం మండల అధ్యక్షుడు కాసు తిరుపతి**



**ముత్తారం, ప్రభాతవార్త.**

ఈ నెల 13న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో నిర్వహించే గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ద్వితీయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని సంఘం మండల అధ్యక్షులు కాసు తిరుపతి, ప్రధాన కార్యదర్శి చెల్కల యుగేంధర్ యాదవ్ పిలుపునిచ్చారు. మండలంలోని హరిపురం గ్రామంలో వార్షికోత్సవానికి సంబంధించి వాల్ పోస్టర్‌ను మంగళవారం ఆఆవిష్కరించారు. యాదవ జాతి కోసం చేపట్టే కార్యక్రమం కనుక విజయవంతం చేయాలని, కార్యక్రమానికి సంఘం రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యే హాజరవుతారని, అదే సందర్భంగా బిసిల ఆరాధ్య దైవమైన బిపి మండల్ విగ్రహానికి భూమి పూజ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ హరిపురం గ్రామ అధ్యక్షుడు చెనవేన కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఏగుర్ల కుమార్ యాదవ్, యాదవ యూత్ గ్రామ అధ్యక్షుడు ఏగుర్ల రాజు యాదవ్, యూత్ ప్రధాన కార్యదర్శి చెనవేన సంతోష్ యాదవ్, గ్రామంలోని యాదవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హరిపురంలో కంటి వెలుగు ప్రారంభం

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం హరిపురం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు ఇన్‌ఛార్జి వైద్యాధికారి డాక్టర్ కొట్టె కుమార్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామంలో కంటి సమస్యలతో బాధ పడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి బియ్యాని శ్యామల సదానందం, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపీవో వేణు మాదవ్, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

## జ్యోతి రావు పూలే ఆశయాలను కొనసాగించాలి

**- డిప్యూటీ తహశీల్దార్ ఉదయ్ కుమార్**



**ముత్తారం, ప్రభాతవార్త.**

మహాత్మ జ్యోతి రావు పూలే ఆశయాలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని ముత్తారం డిప్యూటీ తహశీల్దార్ ఉదయ్ కుమార్ అన్నారు. సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతి రావు పూలే 196వ జయంతి వేడుకలను ముత్తారం తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి రావు పూలే చిత్ర పటానికి డిప్యూటీ తహశీల్దార్ ఉదయ్ కుమార్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఎస్ఓ సంధ్య, మండల సర్వేయర్ లలిత, జూనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ పటేల్, విఆర్ఎలు రాజు, రామ్మూర్తి, అయోధ్య తదితరులున్నారు.

## జీవితంలో విద్యార్థి దశ కీలకం

**- ముత్తారం ఎస్ఐ బేతి రాములు**

**ముత్తారం, ప్రభాతవార్త.**

ప్రతీ ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ కీలకమని, ఈ దశలో మనం ఎంచుకునే దారులను బట్టే మన భవిష్యత్ ఆధార పడి ఉంటుందని, విద్యార్థిలు సన్మార్గంలో నడిచి బంగారు భవితకు బాటలు వేసుకోవాలని ముత్తారం ఎస్ఐ బేతి రాములు సూచించారు. మంగళవారం పదవ తరగతి పరీక్షలు చివరి రోజు కావడంతో దరియాపూర్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రేమ వ్యవహారాల జోలికి పోయి కాలం గపడవద్దని, కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అదేవిధంగా సైబర్ క్రైమ్‌లు, ట్రాఫిక్ నిబంధనలు, మహిళలపై నేరాల గురించి వివరించారు. తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను అడియాశలు చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులున్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మెట్టు ఓదెమ్మ, ఓడ్నాల మానస, ఎడ్ల ఓదెమ్మ, నిమ్మతి నాగరాజు ఇటీవల అనారోగ్యానికి గురి కాగా, ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. కాగా వీరికి సిఎంఆర్‌ఎఫ్ నుంచి చెక్కులు మంజూరు అయ్యాయి. మెట్టు ఓదెమ్మకు లక్షల రూపాయలు, ఓడ్నాల మానసకు 39వేల రూపాయలు, ఎడ్ల ఓదెమ్మకు 28వేల రూపాయలు, నిమ్మతి నాగరాజుకు 25వేల రూపాయల విలువ గల చెక్కులు మంజూరు కాగా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్‌బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మంగళవారం ఆ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆకోజు అశోక్, బైరి రాజు యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్, నిమ్మతి రవి, మారుపకా ప్రకాష్, ఎడ్ల మొగిలి, దామ మదన్, సందెల స్వామి, గొర్ల శంకర్, యూత్ నాయకులు వీరగోని అంజి, సంఘం వంశీ, అంబటి కుమార్ యాదవ్, సల్పాల నగేష్, చొప్పరి రాజు తదితరులున్నారు.

# ఆరోపణలు కప్పి పుచ్చుకోవడానికే సింగరేణి మహాధర్నా

**- కమీషన్ల కోసమే ఆ నాలుగు బ్లాకులు కావాలని బిఆర్ఎస్ కోరలేదు**

**- బిఆర్ఎస్ నేత కెటిఆర్ నిర్ణయాన్ని ఆక్షేపించిన బిజెపి నేత కౌశిక హరి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం మీద ముఖ్యంగా కెసిఆర్ కుటుంబ సభ్యులు, కూతురు కవితపై జరుగుతున్న లిక్కర్ స్కాంపై జరుగుతున్న ప్రచారాన్ని కప్పి పుచ్చుకోవడానికి ఆడిన డ్రామా సింగరేణి సంస్థ మహాధర్నా అని బిజెపి రాష్ట్ర నాయకులు కౌశిక హరి అన్నారు. టిఆర్ఎస్-బిఆర్ఎస్ నాయకులు కెసిఆర్ పరిపాలన పూర్తి అవినీతికి మారుపేరుగా మారిందని ఆయన తీవ్ర ఆక్షేపణ తెలిపారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెటిఆర్ సింగరేణి సంస్థలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు మహాధర్నా చేయడానికి పిలుపుఇచ్చిందని, సింగరేణి కార్మికులపై ప్రేమలతో కాదని, అప్పటికే జోరుగా కెసిఆర్



కుటుంబంపై సాగుతున్న అవినీతి ఆరోపణలు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ లిక్కర్ స్కాంపై అరెస్ట్ అవుతుందా అనే చర్చలతోపాటు కెసిఆర్ మాట్లాడిన ఎన్నిక వ్యయం భరిస్తుంది అన్న ముఖ్యమైన అంశాలను కప్పి పుచ్చుకోవడానికి ఈ భయంకరమైన చర్చల నుంచి ప్రజలను మరలించడానికి మాత్రమే సింగరేణి ప్రైవేటీకరణ కోసం ధర్నా అనే కొత్త అంశాలను తెరపైకి కెటిఆర్ తెచ్చిన ఏజెండా అని కౌశిక హరి పంచ్‌లు వేశారు. కెసిఆర్‌కు నిజానికి తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు బ్లాకులు, బహిరంగ వేలం వేయకూడదని అనుకుంటే ఆ నాలుగు బొగ్గు బ్లాక్‌లు సింగరేణి సంస్థకు అప్పగించాలని కెసిఆర్ భావిస్తే కేంద్ర ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాస్తే ఈ రోజు ఆ నాలుగు శ్రావణపల్లి, కోయగూడెం 2, మసత్తుపల్లి, కల్యాణ్ ఖని తదితర నాలుగు బొగ్గు బ్లాకులు ఇప్పటికే సింగరేణి సంస్థకు వచ్చేవని అన్నారు. సింగరేణి కాలరీస్ సంస్థకు ఆ నాలుగు బొగ్గు బ్లాక్‌లు వస్తే నాకేమి వస్తుంది అనుకున్నాడని కౌశిక హరి కెసిఆర్‌ను నిందించారు. బహిరంగంగా వేలం వేస్తే ఆ బొగ్గు బ్లాకులు పొందిన కాంట్రాక్టర్ వచ్చి వేల కోట్ల రూపాయలు ఇస్తారని, ఈ నాలుగు బొగ్గు బ్లాకులు గాలికి వదిలేసి ఇవ్వాల చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు చేస్తున్నారని ఆయన టిఆర్ఎస్-బిఆర్ఎస్ నాయకులను తీవ్రంగా విమర్శించారు. సింగరేణి సంస్థను తాడిచర్లలో ఎఎంఆర్ లాంటి ప్రైవేట్ సంస్థకు ఎందుకు ఇచ్చారని, ఒరిస్సాలోని నైని బ్లాకులు నీవు ఏ పద్ధతిలో బహిరంగంగా వేలం వేసి అక్కడి బొగ్గు బ్లాకులు పొందావని కౌశిక హరి టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ అధి నాయకత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం విధానాలను పార్లమెంట్‌లో చప్పట్లు కొట్టి స్వాగతించారని, ఒరిస్సాలో ప్రైవేట్‌గా టెండర్ వేస్తారని, తాడిచర్లలో ఒక ప్రైవేట్ సంస్థకు అప్పగించారని, ఇది ఏ విధమైన ప్రైవేట్‌కు వ్యతిరేకత అని ఆయన కెటిఆర్‌ను ప్రశ్నించారు. వారి కుటుంబ సభ్యులపై వస్తున్న ఆరోపణల నుంచి ప్రజలను దృష్టి మరలించడానికి సింగరేణి ప్రైవేటీకరణ పేరుతో కొత్త ఆట మొదలు పెట్టారని ఆయన అన్నారు. ఇంకా అనేక రకాలైన కార్మికుల సమస్యలపై ఆయన ఆవేశ పూరితంగా మాట్లాడారు. సమావేశంలో బిజెపి నాయకులు సుల్వ లక్ష్మినర్సయ్య, మహావాది రామన్న, గోగుల రవీందర్ రెడ్డి, మూకిరి రాజు, మారం వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## నాటుసారా తయారీ కేంద్రంపై ఎక్సైజ్ సిబ్బంది దాడి

**- 100లీటర్ల బెల్లంపాకం ధ్వంసం**

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని ధర్మారం గ్రామ శివారులో నాటుసారా తయారు చేస్తున్నారనే సమాచారంతో మంథని సిఐ గురువయ్య ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎస్సై సాయిరాం సిబ్బందితో పాటు మంగళవారం పక్కా సమాచారంతో దాడులు చేయగా పట్టుబడ్డ 100లీటర్ల బెల్లంపాకం ధ్వంసం 4లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెలుతే గ్రామానికి చెందిన పిడుగు సమ్మయ్య అనే వ్యక్తి గుడుంబా తయారు చేస్తున్నాడనే సమాచారంతో దాడులు చేయటంతో బెల్లంపాకంతో పాటు గుడుంబా దొరికిందన్నారు. నిందితుడు పిడుగు సమ్మయ్యపైన కేసు నమోదు చేయటం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ జి.గురువయ్య మాట్లాడుతూ నాటుసారా తయారు చేసిన విక్రయించిన చట్టపరంగా కేసులు నమోదు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై సాయిరాంతో పాటు సిబ్బంది రాజేందర్, శ్రీనివాస్, సతీష్, నిరంజన్ పాల్గొన్నారు.

## ప్రయాణికుల కోసం బస్టాండ్‌లో ఫ్రిడ్జ్ ఏర్పాటు

మంథని - ప్రభాతవార్త



వేసవికాలంలో ప్రయాణికులకు బస్టాండ్‌లో చల్లని మంచినీరు అందించాలనే సంకల్పంతో ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఫ్రిడ్జ్ ఏర్పాటుచేయగా మంగళవారం డిఎం శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ ఫ్రిడ్జ్‌లో పట్టణానికి చెందిన శ్రీసీతారామ సేవాసదన్ వారు మినరల్‌వాటర్ సరఫరా చేయనున్నారని డిఎం తెలిపారు. దీనిని ప్రయాణికులు సది ్వనియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బస్టాండ్ కంట్రోలర్ కెఆర్ రెడ్డి, ఎఎంఫ్ పిబిఆర్ స్వామి, సివిల్ ఇంజనీర్ శ్రీనివాస్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ ఉద్యోగులకు యూనిఫారంల పంపిణీ

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



జిల్లాలోని రెవెన్యూ శాఖలో పని చేస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులకు, డ్రైవర్లకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ యూనిఫారంలను అందజేశారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి నాల్గవ తరగతి ఉద్యోగులకు, డ్రైవర్లకు యూణిఫారంలను అందజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా, మండల రెవెన్యూ శాఖ కార్యాలయాలలో పని చేస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులు, డ్రైవర్లకు మొత్తం 44 మందికి ఒక్కొక్క ఉద్యోగికి రెండు జతల చొప్పన ప్రభుత్వపరంగా యూనిఫారంలను కుట్టించి అందజేసామని, అందజేసిన యూనిఫారంలను సంబంధిత ఉద్యోగులు విధిగా ధరించాలని తెలిపారు. యూనిఫాం పంపిణీ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కెవై.ప్రసాద్, రెవెన్యూ శాఖ నాల్గవ తరగతి ఉద్యోగులు, డ్రైవర్లు తదితరులున్నారు.

## సెంటీనరీకాలని వారసంతను దక్కించుకున్న నాగరాజు

రామగిరి, ఏప్రిల్11, ప్రభాతవార్త



మండలంలోని వన్నూరు పరిధిలోని సెంటీనరీకాలనిలో వారసంత 2023-2024 సంవత్సరంకు గాను బహిరంగ వేలం పాటును మంగళవారం పంచాయితీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ అల్లం పద్మ పర్యవేక్షణలో నిర్వహించారు. కాగా ఈ వేలం పాటలో పాల్గొన్న పలువురు పోటి పడగా సాగ నాగరాజు రూ.387000కు, 2023-2024 సంవత్సరంకు గాను వారసంతను దక్కించుకున్నారు. కాగా అనంతరం ధృవీకరణ పత్రాన్ని నాగరాజుకి అందించారు. ఈ వేలం పాట కార్యక్రమంలో ఎంపీఓ కాటం భాస్కర్,




## 10వ తరగతి సాంఘిక శాస్త్రం పరీక్షకు 7925 మంది హాజరు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

10వ తరగతి సాంఘిక శాస్త్రం పరీక్షకు 7925 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 47 పరీక్ష కేంద్రాలలో మంగళవారం నిర్వహించిన పదవ తరగతి సాంఘిక శాస్త్రం పరీక్షలో 7937 మంది విద్యార్థులకు గాను 7925 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.8శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 17 పరీక్షా కేంద్రాలు, డీఈవో 4 పరీక్షా కేంద్రాలను సందర్శించారని, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, సాంఘిక శాస్త్రం పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు.

## ఈ నెల 14న ఛలో మంచిర్యాల

**- ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే సభను జయప్రదం చేయండి**

**- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పిలుపు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 14వ తేదీ శుక్రవారం నాడు ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే మంచిర్యాలకు వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బి.జనక్ ప్రసాద్ కోరారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత బట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా నుంచి వస్తున్నందున ఒక గొప్ప బహిరంగ సభను ఏర్పాటు చేశారని, ఆ సభలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ బహిరంగ సభలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మాజీ మంత్రి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితోపాటు పలువురు ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ప్రసంగించేర ఈ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో ఒక వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.నర్సింహా రెడ్డి, ధర్మపురి, వి.లక్ష్మిపతి గౌడ్, గుమ్మడి కుమారస్వామి, కచ్చకాయల సదానందం, ఎట్టం క్రిష్ణ, సాగర్, జగన్, బైసన్ శ్రీనివాస్ తదితరులున్నారు.

## వేసవి దృష్ట్యా కార్మికులకు పని వేళలో మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలి

రామగిరి, ఏప్రిల్11, ప్రభాతవార్త



సింగరేణిలో ఓపెన్‌కాస్టుల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేసవికాలం దృష్ట్యా వారికి మజ్జిగా ప్యాకెట్లను అందించాలని, అదే విధంగా వారి పని సమయం మార్పు చేయాలని ఐఎఫ్‌టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న అన్నారు. మంగళవారం ఆర్జీ3 ఎస్‌ఓటూ జీయం గుంజ పడిగే రఘుపతిని కలిసారు. ఈసందర్భంగా ఏరియాల్లోని ఓపెన్ కాస్టుల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు వేసవి కాలం దృష్ట్యా పర్మినేంట్ కార్మికుల వలే వారందరికీ మజ్జిగా ప్యాకెట్లను ఇవ్వాలని కోరారు. అదే విధంగా పని సమయంలో మార్పులు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు మనోజ్, భీమ్‌రాజులున్నారు.

# మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

**- మహానీయుని ఆశయాలు స్మరించుకోవాలి**

**- తహశీల్దార్ కె. రమేష్**

ఓదెల, ప్రభాత వార్త: మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయాలను స్మరించుకోవాలని తహశీల్దార్ కె. రమేష్ అన్నారు. ఓదెల మండలం తహశీల్దార్ కార్యాలయంతో పాటు కొలనూరు రైల్వే గేటు వద్ద అలాగే ఓదెల మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావుపూలే 197వ జయంతి సందర్భంగా వారి చిత్రపటంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కె. రమేష్ మాట్లాడుతూ.... 1827 ఏప్రిల్ 11న జన్మించిన మహానీయులు జ్యోతిరావుపూలే కుల వివక్ష పైన అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్త బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధనకై పరితపించిన యోధుడు ఆనాటి కాలంలోనే మహిళల విద్యకు ప్రాధాన్యత ఇచ్చారని, అంటరాని తనం వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహానీయుడని సంఘసంస్కర్త అని కొనియాడారు. అతి చిన్న వయసులోనే సావిత్రిబాయి పూలేని వివాహమాడి చదువు నేర్పి దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారని అన్నారు. మహానీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు గురువుగా ఉంటూ కుల వివక్షతపై అనేక ఉద్యమాలు నడిపారని చదువుకునే హక్కు, ఓటు హక్కు, సమానత్వం కోసం పోరాడిన ఉన్నతమైన వ్యక్తి వారిని స్మరించుకుంటూ వారి ఆశయాలు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుక దేవి, డిప్యూటి తహశీల్దార్ అనిల్, ఆర్ఐలు రాజేందర్, నర్సింగరావు, జూనియర్ అసిస్టెంట్ అనిల్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, పత్తి సమ్మిరెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి మాటూరి రత్నం, అంబేద్కర్ సంఘ జిల్లా నాయకులు అంబాల కుమార్, జంగం కొమురయ్య, దొడ్డే శంకర్, బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సాతురి, అనిల్, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, గీతాంజలి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పల్లపాటి రాజేశం, ఎస్ఎంఎస్ చైర్మన్, ఇప్పలపల్లి వెంకటేశ్వర్లు, సేవ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎండి సర్వర్, కార్యదర్శి మార్క సతీష్ గౌడ్, నాయకులు చింతం మొగిళి, బోడకుంటి మహేందర్, నాగపురి రవి, నూతి శంకర్, గుర్రాల శ్రీధర్, జీగురు రాజేందర్, పల్లపు కొమురయ్య, బొంగాని సదయ్య, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి శంఖారావ సభను విజయవంతం చేయండి

**- టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి గుర్రం వెంకటేశ్వర్లు**

హుజూరాబాద్ రూరల్, ప్రభాతవార్త : నేడు కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే తెలుగుదేశం పార్టీ శంఖారావ సభను విజయవంతం చేయాలని టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి గుర్రం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ



మండపంలో నిర్వహించే సభను టిడిపి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికలలోపు పార్టీ బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త పాటుపడాలన్నారు.

# రెండో విడత గొర్ల లబ్ధిదారుల ఖాతాలోనే డబ్బులు జమ చేయాలి

**- లోకల్ గొర్రెలను కొనుగోలు చేసే అవకాశం ఇవ్వాలని తహశీల్దార్ కు వినతి**




ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె. రమేష్ కు యాదవ హక్కుల పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రెండో విడత గొర్ల పంపిణీ లబ్దిదారులకు నేరుగా వారి బ్యాంక్ ఖాతాలో రూపాయలు జమ చేయాలని గతంలో పంపిణీ చేసిన గొర్ల వలన లబ్దిదారులు నష్టపోయినారని, నాణ్యత లేని గొర్రెలను పంపిణీ చేసినారని కానీ ప్రస్తుతం పంపిణీ దార్లకు నేరుగా వారి అకౌంట్లో డబ్బులు జమ చేస్తే వారికి నచ్చిన 21 గొర్రెలను ఖరీదు చేసుకుని జీవనోపాధి పొందుతారని, వేరే రాష్ట్రాల నుండి గొర్రెలను ఖరీదు చేసిన గొర్రెలు ఎక్కువ రోజులు జీవించమని ఇక్కడి వాతావరణం తట్టుకోలేవని, ట్రాన్స్ పోర్ట్ లకు డబ్బులు ఎక్కువ ఖర్చు అవుతాయని కావున మీరు లోకల్ గొర్రెలను కొనుగోలు చేసుకోవడానికి మా అకౌంట్లో డబ్బులు జమ చేస్తే మేము లోకల్ గొర్రెలను ఖరీదు చేసుకుని జీవనోపాధి పొందుతామన్నారు. నేరుగా లబ్దిదారుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అమ్ముల మల్లయ్య, ఎం. సంపత్, అనిల్, మల్లేష్, అనిల్ తదితర గొర్ల లబ్దిదారులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే 196 జయంతి



శంకరపట్నం, ప్రభాత వార్త: మండలంలోని పలు గ్రామాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మంగళవారం మండల ముదిరాజ్ అధ్యక్షులు కీసర సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ముఖ్య అతిథిగా హాజరై మహాత్మ బాపూజీ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... మహాత్మ జ్యోతి రావు పూలే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీన బాంధవుడు సామాజిక స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా పేరు ప్రఖ్యాతలు గాంచిన వారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మైపాల్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ వీరస్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, ముదిరాజ్ మహాసభ నాయకులు భూమ సంపత్ రెడ్డి, సురేష్, గుల్ల రాజు, పూలు భరత్, పూల రమేష్, మహిళా కార్యదర్శి పల్లె స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే రసమయి

శంకరపట్నం, ప్రభాత వార్త: మండలంలోని రాజాపూర్ గ్రామంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఆవిష్కరించారు. అనంతరం తాడికల్, ఎరుడాపల్లి, అర్కండ్ల, మొలంగూర్, ధర్మారం, శంకరపట్నం, వివిధ గ్రామాలలో ఉదయాన్నే విస్తృతంగా పర్యటించి లబ్దిదారులకు షాదీ ముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని అరుంధతి కళ్యాణ మండపం నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపిపి పులికోట రమేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మైపాల్, హుజురాబాద్ వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ చూడమల్ల వీరస్వామి, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, సాహస సహకార సంఘం అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్, ప్రభాత వార్త: తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి, పొలంపల్లి గ్రామాల్లో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారధి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. మన్నెంపల్లి, పొలంపల్లి గ్రామాల్లో 93 లక్షల నిధులతో చేపట్టిన మట్టిరోడ్డు పనులకు భూమి పూజ చేశారు. మన్నెంపల్లి నుంచి పర్లపల్లి వరకు ఆరు కిలో మీటర్ల వరకు ఈ పనులు కొనసాగుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్ల పనులు పూర్తి చేశామన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి అందరికి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మేడి అంజయ్య, బొజ్జ తిరుపతి, ఎంపిడివో రవీందర్ రెడ్డి, తహశీల్దార్ కనకయ్య, నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, పారునంది జలపతి తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు గ్రహీతలకు సన్మానం

తిమ్మాపూర్, ప్రభాత వార్త: ఈనెల 5న హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో దళిత రత్న అవార్డులు అందుకున్న మానకొండూరు నియోజకవర్గానికి చెందిన దళితులు మానకొండూరు ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ రసమయి బాలకిషన్ మంగళవారం సన్మానించారు. అవార్డు అందుకున్న వారిలో తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటి సభ్యుడు ఎల్కపల్లి కుమార్, కరీంనగర్ మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిపల్లి వెంకన్న, తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపల్లి బాబు ఉన్నారు. ఈ అవార్డులు తమ బాధ్యతలను మరింత పెంచాయని అన్నారు. కరీంనగర్ జిల్లా నుంచి ముగ్గురికి అవార్డు రావడం గర్వంగా ఉందన్నారు.

# 16న మోడల్ ప్రవేశ పరీక్ష

తిమ్మాపూర్, ప్రభాత వార్త: ఆదర్శ పాఠశాలల్లో 6వ తరగతిలో అన్ని సీట్లు 7,8,9,10వ తరగతుల్లో మిగిలిన సీట్లలో ప్రవేశానికి ఈనెల 16న పరీక్ష నిర్వహిస్తున్నట్లు తిమ్మాపూర్ పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షకు రావాలని సూచించారు. 6వ తరగతిలో ప్రవేశానికి ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 7,8,9,10వ తరగతిలో ప్రవేశానికి మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు గంట ముందే కేంద్రానికి రావాలని సూచించారు.

# బిఆర్ఎస్ పార్టీ ప్రమాద భీమా చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దాసరి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త : కాల్వశ్రీరాంపూర్ మండలం పెద్దరాత్‌పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆశాడపు శంకరయ్య ప్రమాదవశాత్తు మరణించగా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద భీమా ఇన్సూరెన్స్ కంపెనీ నుండి మంజూరైన చెక్కును మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు 2,00,000(రెండు లక్షల రూపాయలు) చెక్కును మంగళవారం వారి భార్య ఆశాడపు లక్ష్మీకి అందజేసిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటిసి వంగళ తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజ కొమురయ్య, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు నిదానపురం దేవయ్య, మాజీ ఎంపీపీ చైర్మన్ జిన్నా రామచంద్రారెడ్డి, కన్వీనర్ నరెడ్ల సదానందం, మండల యూత్ అధ్యక్షుడు నూనేటి కుమార్, వైస్ చైర్మన్ కామిడి సంధ్య-వెంకటరెడ్డి, సర్పంచ్‌లు ఆడెపు శ్రీదేవి-రాజు, నాగార్జున్‌రావు, మాజీ సర్పంచ్ రావిశెట్టి సారయ్య, గొడుగు మల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు సాగర్‌రెడ్డి, కుంట శ్రీకాంత్, రాజకొమురయ్య, ఆశాడపు కొమురయ్య, అనుబంధ సంఘాల అధ్యక్షులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

# అర్హులందరికి సహాయ ఉపకరణాలు

**- వికలాంగుల శిబిరానికి అనుహ్య స్పందన**

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



**చొప్పదండి ప్రభాతవార్త:** అర్హులైన వికలాంగులందరికి సహాయ ఉపకరణాలు అందజేసేలా చూస్తామని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ అలీమ్ కో సంస్థ సహకారంతో వికలాంగులకు సహాయ ఉపకరణాలు అందజేసేందుకు గాను వికలాంగులు, వయో వృద్దుల సంక్షేమశాఖ ఆద్వర్యంలో చొప్పదండి ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం ఎంపిక శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ప్రారంభించారు. ఈ శిబిరానికి వికలాంగులు పెద్ద ఎత్తున హాజరై ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని విదాల కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత టిఆర్ఎస్‌పార్టీదేనని పేర్కొన్నారు. శిబిరంలో పేర్లు నమోదు చేసుకున్న వారందరికి సహాయ ఉపకరణాలు అందేలా చూస్తామని తెలిపారు.జిల్లా సంక్షేమ అధికారి సభిత మాట్లాడుతూ ఈ శిబిరంలో చొప్పదండి నియోజక వర్గంలోని 159 మంది వికలాంగుల నుంచి సహాయ ఉపకరణాల కోసం దరఖాస్తులు స్వీకరించామనితెలిపారు. అర్హతను బట్టి లబ్దిదారులను ఎంపిక చేస్తామని తెలిపారు. ఎంపికైనా వారికి మోటరైజ్డ్ సైకిళ్ళు, ఆర్టిఫిషియల్ లిమ్స్, కాలిపర్స్ వంటి సహాయ ఉపకరణాలు అందించేందుకుగాను మరొక క్యాంపు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఇఒ ప్రియాంక, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య, ఎంపిపి చిలుక రవీందర్,ఎంపిడిఒ స్వరూపరాణి, సిడిపిఒ కస్తూరి, టివిసిసి నాయకులు వెంకటయ్య, అలీ, అలింకో బాధ్యులు ప్రశాంత్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వల్**



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వల్ అన్నారు. ఈ మేరకు పట్టణ మున్సిపాలిటిని మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో చెపడుతున్న పలు అభివృద్ధి పనులు, రోడ్డు వెడల్పు, రోడ్డుకు ఇరువైపుల గల చెట్ల తొలగింపు సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించి సంబందిత కాంట్రాక్టర్లతో మాట్లాడారు. ఎఇ పబ్లిక్ హెల్త్, ఎఇ విద్యుత్ శాఖలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పట్టణంలోని 3వ వార్డులో ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ సమీపంలో టియూఎఫ్ఐడి నిధులు రెండుకోట్లతో నిర్మిస్తున్న దోబి ఘాట్ నిర్మాణంకు స్థల పరిశీలన చేశారు. తెలంగాణ హరితహారం కార్యక్రమంలో భాగంగా పట్టణంలో నిర్వహిస్తున్న నర్సరీలను సందర్శించి మొక్కల పెంపకంపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, తహసీల్దార్ అంబటి రజిత, మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్, పబ్లిక్ హెల్త్ ఎఇ నరసింహా, విద్యుత్ శాఖ ఎఇ భూమయ్య, వార్డు కౌన్సిలర్లు కొత్తూరి మహేష్, మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఎ. అంజయ్య, నాయకులు మహేశునిమల్లేశం, దండెక్రిష్ణ, పెరుమండ్ల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్ర మహాభక్తుడు దండె రవీందర్‌కు ఘన సన్మానం



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణం నుండి కాశీ పట్టణానికి సుదీర్ఘ దూరం పాదయాత్రగా వెళ్లిన మహ భక్తుడు గురుస్వామి దండె రవీందర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని భక్తమార్కండేయ ఆలయంలో భక్త మార్కండేయ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆయన చెపట్టిన మహ పాదయాత్ర లోక కళ్యాణం కోసం ప్రజల సుఖ సంతోషాల కోసం చెపట్టిందని పలువురు కొనియాడారు. సుమారు 1200 నుండి 1400 సుదీర్ఘ దూరాన్ని పాదయాత్రగా వెళ్లి కాశీనాథున్ని దర్శించుకుని రావడం అద్భుతంగా పేర్కొన్నారు. ఎంతో భక్తి ప్రపత్తులు ఉంటేకాని ఈ మహాకార్యం సాధ్యం కాదని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో భక్త మార్కండేయ యువజన సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు



**రామడుగు ప్రభాతవార్త:** బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ అధ్యక్షులు భూత్కురి కాంత ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మ జ్యోతిరావుపూలే 196వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి నియోజక వర్గ ఉపాధ్యాక్షులు మహమ్మద్ షమీమ్ హజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బహుజన ఉద్యమానికి మహాత్మ జ్యోతిరావుపూలే పితామహుడని ఆయన చేసిన త్యాగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు బాణాల రవి, ప్రధాన కార్యదర్శి కొంకటి శ్యామ్‌కుమార్, కార్యదర్శి నూనె సత్యం, బూత్ అధ్యక్షులు సిరిగిరి జగన్, మహిళా నాయకులు మడిశెట్టి మౌనిక, లత, మ నుపాటి రాజు, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదాయ ధృవీకరణ పత్రాల జారీలో అనాధలకు అన్యాయం చేయవద్దు

**- ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి**

**చొప్పదండి ప్రభాతవార్త:** ఆదాయ ధృవీకరణ పత్రాల జారీలో అనాధలకు అన్యాయం చేయవద్దని ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అనాధలు, తల్లిదండ్రులను కోల్పోయి ఆలన పాలన లేని అభాగ్యుల ఆధాయ ధృవీకరణ పత్రాల జారీలో రెవెన్యూ అధికారులు ఉదారత చూపాలని ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ మిషన్ వాత్సల్య పథకం క్రింద లబ్ధి పొందటానికి మండలంలో అనేకమంది చిన్నారులు ఆదాయ ధృవీకరణ పత్రాలకొరకు దరఖాస్తులు చేసుకున్నారని ప్రభుత్వం ఇచ్చే కొద్దిపాటి సహాయం పొందటానికి రెవెన్యూ అధికారులు నిబంధనల పేరుతో అడ్డంకులు సృష్టించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. అనాథ పాక్షిక అనాథ పిల్లలలో సింహభాగం దళిత బహుజన వర్గాల పిల్లలు ఉండడం దురదృష్టకరమని ఈ చిన్నారుల విద్యాబుద్ధులకు సహాయపడే ఆదాయ పత్రాల జారీలో జిల్లా అధికార యంత్రంగం అడ్డు పుల్లలు వేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

## చొప్పదండిలో ఎండిపోతున్న వేపచెట్లు



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని పలుచోట్ల వెపచెట్లు ఆకస్మత్తుగా ఎండిపోతున్నాయి. గత వారం పదిరోజుల నుండి దాదాపుగా పట్టణంలోని వేపచెట్లు అన్ని అంతుచిక్కని వ్యాది సోకి ఎండిపోతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ఎండకాలంలో వేపచెట్టు క్రింద చల్లని నీడతో పాటు చల్లని గాలి వస్తుంటుంది. చాలామంది ప్రజలు బాటసారులు చెట్లక్రింద మండుతున్న ఎండలకు సేదా తీర్చుకునేవారు. గత వారం పదిరోజుల నుండిపట్టణంలోని సుమారు 70 నుండి 80 శాతం వేపచెట్లు చూస్తున్నట్టుగానే ఎండిపోతున్నాయి. ఆకులు ఎండి రాలిపోతున్నాయి. మండుతున్న ఎండలకు చెట్ల ఆకులు మడిపోతున్నాయెమో అని అనుకుంటే కొన్నిచోట్ల చెట్లు బాగానే పచ్చగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో వేపచెట్లకు ఏదైనా తెగులు సోకి ఉండవచ్చని పలువురు బావిస్తున్నారు. వ్యవసాయ అగ్రికల్చర్ అదికారులు దీనిపై స్పందించి ఎందుకు చెట్లు ఎండిపోతున్నాయో వివరణ ఇవ్వాలని పలువురు పట్టణ వాసులు కోరుతున్నారు. దానికి నివారణ చర్యలు చూపాలని కోరుతున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మండల విద్యుత్‌శాఖ ఎఇ భూమయ్య తెలిపారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలో ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అన్నారు. పట్టణంలో చెపడుతున్న సెంట్రల్ లైటింగ్ పనులలో భాగంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లను తొలగించేందుకువిద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అన్నారు. విద్యుత్ వినియోగదారులు ప్రజలు సహకరించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ జండాకు తగిన గౌరవం మరచిన నాయకులు ?

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జండా గద్దె నిర్మించి జండా బాగోగులు మాత్రం పట్టించుకోక పోవడం పలువురిని విస్మయానికి గురి చేసింది. జండా ఊడి పోయి కిందకు వేలాడుతున్న దృశ్యం కాంగ్రెస్ పార్టీ నాయకులకు పార్టీపై ఉన్న పట్టింపు బయట పడింది. గత కొద్ది రోజులుగా ఇదే విధంగా జండా కిందకు వాలిపోయి ఉన్నదని మాసిన స్థానికులు అంటున్నారు. ప్రతిపక్ష హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు జండాపై ఇంత నిర్లక్ష్యం ఏమిటని పార్టీ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. మంగళవారం రోజున ప్రభాతవార్తకు ఈ దృశ్యం కనిపించడంతో క్లిక్ అనిపించడం జరిగింది.

## గొర్లకాపరుల సంఘం అధ్యక్షునిగా అమ్ముల

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మండల గొర్ల కాపరుల సంఘం మండల అధ్యక్షునిగా అమ్ముల భూమయ్య యాదవ్ ఎన్నికయ్యారు. సుల్తానాబాద్‌లో జరిగిన గొర్ల కాపరుల సంఘం ఎన్నికల్లో అమ్ముల భూమయ్య బొంతకుంటపల్లికి చెందిన ఆసరి రాజమల్లుపై విజయం సాధించారు. ఎన్నికైన భూమయ్య సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గొర్ల కాపరుల సంఘం అభివృద్ధి కోసం అందరినీ కలుపుకుపోతామని, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధికి తోడ్పడుతామని అన్నారు.

## టెన్త్ తర్వాత ఏం చేయాలి బుక్ పంపిణీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



కెసిఆర్ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జడ్పిటిసి, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొద్దుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో పదవ తరగతి పూర్తయిన విద్యార్థులకు టెన్త్ తరువాత ఏం చేయాలి నోట్ బుక్కులను ముద్రించి మంగళవారం పది పరీక్ష చివరి రోజు సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని సెయింట్ మేరీ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నోట్ బుక్కులను పంపిణీ చేశారు. విద్యార్థులు మేటి భవిష్యత్ దిశగా వేసే అడుగుల్లో పదో తరగతి తర్వాత తీసుకునే నిర్ణయమే కీలకమని, కోర్సులు ఎంచుకునే విధానంలో సమగ్రత కొరవడితే భవిష్యత్ ప్రశ్నార్థకమవుతుందని అన్నారు. విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సులను ఎంచుకొని గొప్పగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోమించాలని బొద్దుల లక్ష్మణ్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కెసిఆర్ సేవా దళం నాయకులు బొద్దుల వెంకన్న, చిప్ప శ్రీకాంత్, చిప్ప వెంకటేశం తదితరులున్నారు.

## ముంపు గ్రామాల పెండింగ్ సమస్యలు పరిష్కరం చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ముంపు గ్రామల పెండింగ్ సమస్యలను వేంటనే పరిష్కరించాలని ముంపు గ్రామల ఐక్య వేదిక నాయకుడు కూస రవీందర్ అన్నారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో కూస రవీందర్ మాట్లాడుతూ పెండింగ్ సమస్యలు పరిష్కరం చేస్తామని చెప్పిన ఇప్పటి వరకు ఎలాంటి హామి నేర వేరలేదని అన్నారు. 12761 మందికి 8 సంవత్సరాల క్రితం సిఎం కేసిఆర్ 5లక్షల 4వేల రుపాయలు ఇస్తామని చెప్పిన ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు లేవని అన్నారు. ఉపాధి హామిలను చూపించాలని అన్నారు. పెండింగ్ సమస్యలు పరిష్కరం కోసం ముంపు గ్రామల వారితో చర్చించి పరిష్కరం చేయాలని అన్నారు. 15 రోజుల్లో సమస్యలు పరిష్కరం చేయక పోతే ఆపీస్ ముందు నిరహార దీక్ష చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో జ్యోతి బా పూలే జయంతి వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం రోజున మహాత్మ జ్యోతి బాపూలే జయంతి సందర్భంగా విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో డిఈ ఆధ్వర్యంలో ఎస్సీ కార్యాలయంలో మహాత్మ జ్యోతి రావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఉద్యోగులు, అనంతరం వారు చేసిన సేవలను కొనియాడుతూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎఎఓ శ్రీనివాస్, జెఎఓ రాజయ్య, ఎడిఈ సత్యనారాయణ, సుగుణయ్య, అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రయ్యకు నివాళి అర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలోని ఉదయ్ నగర్‌కు చెందిన మున్సిపల్ కార్మికుడు బొంకూరి చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందగా, పార్థివ దేహానికి చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ధైర్యం చెబుతూ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. చనిపోయిన చంద్రయ్య కుటుంబానికి దహన సంస్కారాల నిమిత్తం 10వేల రూపాయలను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, మెనేజర్ శివప్రసాద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతి రావు పూలే ఆశయాలు బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

మహాత్మ జ్యోతి రావు పూలే ఆశయాలు బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమని బిఎస్‌పి పెద్దపల్లి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దాసరి ఉష అన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా బిఎస్‌పి ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని కమాన్ రోడ్ నుంచి అమర్ నగర్‌లోని పూలే విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జ్యోతి రావు పూలే విగ్రహానికి గజమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బహుజన బతుకుల్లో వెలుగులు నింపడానికి, తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప దంపతులు జ్యోతి రావు పూలే అని, ఆయన చేసిన సామాజిక విప్లవ ఉద్యమమే నేటి మన స్వేచ్ఛ బతుకులు, తరతరాల అణిచివేత, మూడవిశ్వసాలతో అణిచివేతకు గురవుతున్న వర్గాలకు కొండంత అండై నిలిచారని అన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుతూ బడుగు, బలహీన వర్గాలకు బహుజన రాజ్యాధికారం కోసం పోరాడుతామని, అది కేవలం బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య, జిల్లా ఇన్‌చార్జి బాలకల్యాణ్ పంజా, జిల్లా జోనల్ మహిళా కన్వీనర్ కుమ్మరి సవిత, జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరికిల్ల రాజనర్సయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నక్క తిరుపతి, జిల్లా కోశాధికారి గడ్డం శేషాద్రి తదితరులున్నారు.

## బాలికలు, మహిళలు ప్రలోభాలకు లొంగకుండా జాగ్రత్త వహించాలి

మల్యాల, ప్రభాత వార్త:



మానవ అక్రమ రవాణా నిర్మూలన అంశంపై మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం మల్యాల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. హైదరాబాద్ ప్రజ్వల ఎన్జీవో ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా బాలికల సంరక్షణ అధికారి డి. నరేష్ కుమార్ మాట్లాడుతూ.... నేటి సమాజంలో బాలికలు, మహిళలపై జరుగుతున్న వివిధ రకాల వేధింపుల ఘటనల దృష్ట్యా వాటి నుండి ఎదుర్కొనేందుకు రక్షణకై ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాలికలు, మహిళలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మానవ అక్రమ రవాణాలను నిర్మూలించేందుకు అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రామస్థాయిలో చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల సిడిపిఓ నర్సింగా రాణి, సూపర్‌వైజర్లు రాజశ్రీ, పవిత్ర, ఎన్జీవో టీం సభ్యులు సంతోష్, శ్రావ్యలు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రామారావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి అనగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రధాత, వెనుకబడిన బడుగు బలహీన వర్గాల హక్కులు మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావుపూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కనుమల్ల సంపత్, గొడిశాల పరమేష్, గుండారపు సాయి, బుర్ర శరత్, పరకాల అజయ్, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గడ్డివానిపల్లిలో కంటివెలుగు క్యాంప్‌ను ప్రారంభించిన సర్పంచ్ చెవుల లలిత

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



ఇల్లందకుంట మండలంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం గడ్డివానిపల్లి గ్రామంలో నిర్వహించిన కంటివెలుగు క్యాంప్‌ను గ్రామ సర్పంచ్ చెవుల లలిత ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలోని వైద్య బృందం గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ క్యాంప్‌లో మొత్తం 136 మందికి పరీక్షలు నిర్వహించి 49 మందికి అద్దాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మోహన్‌రెడ్డి, డీఈవో రవికిరణ్, ఆప్టోమెస్టిక్ రాజు, హెల్త్ అసిస్టెంట్ జి.రవీంద్రనాథ్, ఏఎన్ఎమ్‌లు రాజశ్రీ, అరుణ, ఆశాలు భాగ్యలక్ష్మి, శ్రీలత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని మంగళవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో, జమ్మికుంట గాంధీ చౌరస్తాలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... మహాత్మ జ్యోతిరావు పూలే బహుజన వర్గాల్లో పుట్టి అనగారిన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప మహనీయుడని వారు కొనియాడారు. ఈ సమాజంలో కుల నిర్మూలన జరగాలంటే చదువు ఒకటేనని నమ్మిన వ్యక్తిగా, ప్రపంచానికి తెలిసే విధంగా తన భార్య అయిన సావిత్రిబాయి పూలేకు చదువు చెప్పి సొంతంగా ఒక పాఠశాల ఏర్పాటు చేసి పేద వర్గాల అభివృద్ధి కోసం పాటు పడిన ఆదర్శ దంపతులని వారు గుర్తు చేశారు. అగ్రవర్ణాలు, బహుజనులను ఊరికి దూరంగా ఉంచి వారి మూఢనమ్మకాలతో ఈ వ్యవస్థ సర్వనాశనం చేస్తున్న అగ్రవర్ణాల ఆగడాలను ఎదిరించిన గొప్ప ఆదర్శ పురుషుడని వారు గుర్తు చేశారు. బహుజన జాతి బాంధవుడుగా చరిత్రలో నిలిచిన వ్యక్తి అని వారు కొనియాడారు. పూలే ఆదర్శాలను యువత మార్గదర్శకంగా తీసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ సమాజం కోసం పనిచేసిన ఏ మహనీయులు కూడా విస్మరించకూడదని వారి జయంతి వర్ధంతి తప్పకుండా జరపాలని వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14న భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, జమ్మికుంట మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, సమ్మారావు కృష్ణ రెడ్డి, రామస్వామి, రాజ్ కుమార్, రాజిరెడ్డి, మహేందర్, రాజేశ్వర్ రావు, రామరాజు, లింగారెడ్డి, వెంకట రాజిరెడ్డి, మేడిపల్లి సంపత్, రాచపల్లి సదయ్య, బాబు, ఇతర గ్రామాల సర్పంచులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మల్యాలలో మహాత్మ జ్యోతిబా పూలే జయంతి

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం మహాత్మ జ్యోతిబా పూలే 197 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మ్యాక లక్ష్మణ్ మాట్లాడుతూ..... సంఘ సంస్కర్త, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజికవేత్త కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు జ్యోతిబాపూలే అన్నారు. ఆయన ఆశయాలను అనుసరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు బెజ్జంకి చిన్న దుర్గయ్య, నక్క అనిల్, గుడిసె రవి, తోడేటి బాబు, సంజీవ్, చందు, గంగారంతో పాటు పిఎంపి, ఆర్ఎంపి అసోసియేషన్ అధ్యక్షులు బాలె హనుమాండ్లు పాల్గొన్నారు.

# వాగేశ్వరీ ఫార్మసీ కళాశాలలో విదేశీ విద్యా, ఉద్యోగాలపై అవగాహన


తిమ్మాపూర్, ప్రభాత వార్త:



వాగేశ్వరీ ఫార్మసీ కళాశాలల్లో కేరీర్ కోచింగ్, ఓవర్‌సిస్ ఎడ్యుకేషన్ కన్సెల్టన్సీ ఆధ్వర్యంలో విదేశీ విద్యా, ఉపాధి అవకాశాలపైన ఫార్మసీ విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా సీఈవో ముకేష్ బన్సాల్, రాజు చిన్న, వి. మహేష్ లు మాట్లాడుతూ.... విదేశాలలో వివిధ రకాలైన ఉన్నత విద్యా కోర్సులు, విదేశాలకు వెల్లుటకు అవసరమైన వివిధ పరీక్షలను గురించి అలాగే అక్కడ ఉన్న ఉద్యోగ అవకాశాలు గురించి సవిరంగా తెలిపారు. ఫార్మసీ విద్యార్థులకు విదేశాలలో ఉన్నత విద్యకు మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన కార్యదర్శి డా.జి. శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డా.డి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వి. వినోద్, ప్రకాష్ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిబాపూలే జయంతి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



సంఘ సంస్కర్త, బహుజన విద్యావ్యాప్తికి విశేష కృషి చేసి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని మండలంలోని రామకృష్ణ కాలనీలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఓబిసి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్ మాట్లాడుతూ.... సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈసీ మెంబర్ బూట్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు తమ్మనవేని రాజు యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, మోర్చా జిల్లా అధికార ప్రతినిధి తాళ్ళపల్లి రాజు గౌడ్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు దుర్శెట్టి రమేష్, తమ్మనవేణి రాజు, బిజెవైఎం మండల ఉపాధ్యక్షులు ఆవుల వేణు, నాయకులు రేగూరి సుగుణాకర్, గర్రెపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పంటల నష్టపరిహారం కోసం రైతుల ఎదురుచూపు

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పంట నష్టపరిహారం అందజేస్తామని ప్రకటించింది. సిఎం కేసీఆర్ వర్షాలకు పంట నష్టపోయిన ప్రాంతాలను ఏరియల్ సర్వే చేసి పంట నష్టపోయిన ప్రాంతాలను సిఎం కేసీఆర్ స్వయంగా సందర్శించి రైతులకు ఎకరానికి రూ. 10వేల చొప్పున పంట నష్టపరిహారం వెంటనే చెల్లిస్తామని ప్రకటించారు. ప్రకటించిన 24 గంటలలోపే నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. కానీ పంట నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు పంట నష్టపరిహారం అందక, ఎప్పుడు అందుతుందోనని కళ్ళల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

# ఖబరస్థాన్ ను క్లీన్ చేయించిన మున్సిపల్ చైర్మన్



జమ్మికుంట, ప్రభాత వార్త:

ఇటీవల జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఖబరస్తాన్ ను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు సందర్శించి ఖబరస్తాన్‌లో ముస్లీం పెద్దల సమాధుల మధ్యలో ఏపుగా పెరిగిన చెట్ల పొదలను తొలగించి వచ్చిపోయే వారికి ఇబ్బంది లేకుండా చేస్తామని ముస్లీం పెద్దలకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ చైర్మన్ మంగళవారం దగ్గరుండి మరీ హామీ ఇచ్చిన పనులను పూర్తి చేయించారు. దగ్గరుండి పనులు పూర్తి చేయించిన మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావును ముస్లీం మైనార్టీ నాయకులు, ప్రజలు అభినందించారు. మాటలు చెప్పే చైర్మన్ కాదని.... పనులు చేసే చైర్మన్ అని పలువురు కొనియాడారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన బిజెపి నాయకులు



జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నరిగే అశోక్ కుటుంబం సభ్యులను బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు పొనగంటి శంకరయ్య పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. తన వంతు సహాయంగా ఒక క్వింటా బియ్యం,పొనగంటి రవి కుమార్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పొనగంటి కొమురయ్య, పొనగంటి ప్రశాంత్, ఆకుల పోచయ్య, గుత్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయానికి అరకిలో వెండి విరాళం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ ఆలయానికి పెరుమళ్ళ అనసూయ - సుదర్శన్ గౌడ్ దంపతుల వారి కుమారుడు ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో స్వామివారికి వెండి తొడుగుల నిమిత్తం మంగళవారం అరకిలో వెండి కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కమిటీ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో పురోహితులు డింగరి ప్రవీణ్ కుమార్ ఆచార్యులు, నరేందర్ శర్మ, ఆలయ కమిటీ కార్యనిర్వాణ కార్యదర్శి ఆకుల రాజేందర్, ఆలయ కోశాధికారి మాగంటి భాస్కర్, కార్యదర్శి ముదాం తిరుపతి, ధరణి, మధుకర్, కటకోజుల మహేందర్, చుక్క పద్మ, కైలాసకోటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్లకై ధరఖాస్తులు

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల మున్సిపల్ పరిధిలో డబుల్ బెడ్ రూం గృహముల మంజూరుకై జగిత్యాల మున్సిపల్ పరిధిలో రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఓటర్ ఐడి కార్డు,బ్యాంకు ఖాతా కలిగి ఉండి ఎలాంటి గృహములు,ఆస్తులు లేకుండా నిరుపేదలై అర్హులుగా ఉన్న వారికి డబుల్ బెడ్ రూమ్ మంజూరు కొరకు మీ సేవా ద్వారా ధరఖాస్తు చేసుకొనుటకు బుధవారం నుండి అనుమతి ఇవ్వడం జరిగింది.కావున ఇట్టి సదుపాయం ఈ నెల 12 నుండి 17 వరకు మీసేవ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని ఇట్టి సదుపాయాన్ని జగిత్యాల ప్రజలు సద్వినియోగం చేసుకొగలరని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష ఒక ప్రకటనలో తెలిపారు.

# రాజన్నను దర్శించుకున్న ప్రిన్సిపల్ డైరెక్టర్ అనింద్యదాస్ గుప్తా



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని ప్రిన్సిపల్ డైరెక్టర్ సెంట్రల్ ఆడిట్ అనింద్యదాస్ గుప్తా, రాష్ట్ర ఆడిట్ జనరల్ సుధా రాజన్ మంగళవారం దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకునే ముందు ఆలయ అర్చకులు స్వస్తి పలుకుతూ స్వాగతించగా స్వామివారిని దర్శించుకున్న అనంతరం నాగిరెడ్డి మండపంలో వేదోక్త ఆశీర్వచనం చేశారు. వారివెంట ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, అల్లి శంకర్, వీటిడిప ఎస్టేట్ ఆఫీసర్ సత్యనారాయణ ఉన్నారు.

# ఉద్యోగం చేస్తావా..... సస్పెండ్ అవుతావా... అంటూ వ్యవసాయ అధికారిపై విప్ ఫైర్

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల వ్యవసాయ అధికారి గణేష్ ని ఉద్యోగం చేస్తావా.... సస్పెండ్ అవుతావా అంటూ ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వీణవంక మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ప్రభుత్వ నిధులతో మంజూరైన బోర్‌వెల్ కు భూమి పూజ చేయడానికి రైతు వద్దకు రాగా అపరిశుభ్రతతో ఉన్న కార్యాలయాన్ని శుభ్రం చేస్తుండగా దాన్ని పరిశీలించిన ఆయన వ్యవసాయ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీరు రోజు కార్యాలయానికి వస్తే ఇలా ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. ఇటీవల కురిసిన ఆకాల వర్షానికి, వడగండ్ల వానకు నష్టపోయిన పలువురు రైతులు ఆయనకు రైతులు సర్వే చేయలేదని, నా దృష్టికి తీసుకువచ్చారని, వెంటనే సర్వే నిర్వహించి పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించాలని, అంతేకాకుండా ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన రైతులకు భీమా ప్రోసిడింగ్స్ వచ్చాయని వ్యవసాయ అధికారిని ప్రశ్నించగా తడబడగా... నీకు తెలియదా ఎలా అధికారిగా కొనసాగుతున్నారని నిలదీశారు. వెంటనే ప్రోసిడింగ్స్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించాడు. రెండు రోజుల్లో అందజేస్తామని వివరణ ఇవ్వడంతో శాంతించారు.



# నేడు రాజన్న ఆలయ హుండీ లెక్కింపు

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు స్వామివారికి సమర్పించిన వివిధ కానుకల హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో భద్రత నడుమ లెక్కింపు నిర్వహించనున్నారు.



# మాజీ వైస్ చైర్మన్‌కు మంత్రి కేటిఆర్ పరామర్శ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** సిరిసిల్ల పట్టన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తవుటు కనకయ్యను మంగళవారం హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో మంత్రి కేటిఆర్ పరామర్శించారు.మాజి వైస్ చైర్మన్ తవుటు కనకయ్య ఆరోగ్య పరిస్థితి అందించిన వైద్య సేవలను కుమారుడు నాగభూషణం అడిగి తెలుసుకున్నారు. అన్ని విదాలుగా అండగా ఉంటమాని ధైర్యం చేప్పారు. మేరుగైన వైద్యం అందించాలని కిమ్స్ వైద్యులకు మంత్రి సూచించారు.

# మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన గ్రామస్తులు

- కూతురు పేరుమీద 1,50,000సుకన్య యోజన ఫిక్స్ డిపాజిట్



**మానకొండూర్, ప్రభాతవార్త:** మండలంలోని కొండపల్కల గ్రామానికి చెందిన గట్టు అనిల్ అనే యువకుడు కుటుంబ ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య చేసుకుని ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. అనిల్ మృతితో భార్య, కూతురు రోడ్డున పడ్డారు. మృతిచెందిన అనిల్ అంత్యక్రియలను గ్రామశాఖ బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనిల్ మృతితో రోడ్డునపడ్డ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలావాలని గ్రామస్తులు, స్నేహితులు మంచి మనసుతో ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి మేమున్నామంటూ ధైర్యాన్ని కల్పించారు. గ్రామస్తుల సహకారంతో గుంజపడుగు సందీప్(మేనేజర్)రూ.88320, మృతుడు అనిల్‌తో చదువుకున్న పదవ తరగతి, ఇంటర్ స్నేహితిలు రూ.45,500, అలాగే గడ్డం అనిల్ రూ.9100, గ్రామానికి చెందిన శివగణేష్ వినాయక కమిటీ సభ్యులు రూ.7600, అడప రవి రూ.5000 రూపాయలను అందజేయగా వీరితోపాటు గ్రామస్తులు, స్నేహితులు తమవంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేసి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. అందరి సహకారంతో విరాళంగా సేకరించిన రూ.1,50,000 రూపాయలను సుకన్య యేజన పథకంలో అమౌంట్‌ను ఫిక్స్ డిపాజిట్ మృతుడు అనిల్ కూతురు పేరుమీద ఫిక్స్ డిపాజిట్ చేసిన పత్రాన్ని మృతుని భార్యకు గ్రామస్తులు, స్నేహితులు సోమవారం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచి విరాళంగా సేకరించిన దాతలను గ్రామస్తులు పలువురు అభినందించారు.

# విద్యా యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహానీయులు మహాత్మ జ్యోతి రావు పూలే

మొదటి పేజి తరువాయి..

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త** చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని, విద్య యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహానీయులు మహాత్మ జ్యోతి రావు పూలే అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి మహాత్మ జ్యోతి రావు పూలే 197వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహానీయుల స్ఫూర్తిని కొనసాగించేందుకు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా వారి జయంతి కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. మహానీయుల ఆశయాలు, ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి రావు పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మనవంతు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ జ్యోతి బాపూలే ఆనాటి సామాజిక పరిస్థితుల్లో ఉన్న విబేధాలను, లోపాలకు ఆనాడే పరిష్కార మార్గాన్ని ఆలోచన చేసి, మార్పుకు మూలం చదువే అని భావించి, బాలికలకు, స్త్రీలకు విద్యను అందించిన మహానీయులు జ్యోతి బా



పూలే అని తెలిపారు. కార్యక్రమం ఆసాంతం ఆహుతులను ఆకట్టుకునే విధంగా అదనపు కలెక్టర్ సిసి తూము నర్సయ్య కార్యక్రమానికి వ్యాఖ్యతగా వ్యవహరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, పాలకుర్తి, జూలపల్లి, ఓదెల జడ్పిటిసిలు కందుల సంధ్యారాణి, లక్ష్మణ్, గంట రాములు, బిఎస్‌పి పెద్దపల్లి ఇన్‌ఛార్జి దాసరి ఉష; జిల్లా టిజీవో అధ్యక్షుడు, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ తూము రవీందర్, జిల్లా టిఎన్‌జీవో అధ్యక్షుడు బొంకూరి శంకర్, జిల్లా బిసి అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, బిసి సంక్షేమ సంఘం జాతీయ నాయకులు ఆకుల స్వామి, వివేక్ పటేల్, రాష్ట్ర నాయకులు కె.రాజేందర్ నేత, సదానందం నేత, బిసి, ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ మానిటరింగ్ జిల్లా మాజీ కమిటీ సభ్యులు లింగమూర్తి, వివిధ ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు తదితరులున్నారు.

# ఈ నెల 16వ తేదీన మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్‌లో గల మోడల్ స్కూల్లో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్ష ఈ నెల 16వ తేదీ ఆదివారం రోజున మోడల్ స్కూల్ నందు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్ మంగళవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ ఈ పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లను వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవాలని 6వతరగతి ప్రవేశ పరీక్ష ఆదివారం రోజున ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు ఉంటుందని, 7,8,9,10 తరగతులకు అదే రోజు మధ్యాహ్నం 2గంటల నుండి 4గంటల వరకు నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో లేదా సమీప మీసేవల్లో హాల్ టికెట్లు పొందవచ్చని తెలిపారు.



# 12 కోట్ల రూపాయలతో రాజన్న గుడి చెరువు బండ్ సుందరీకరణ పనులను త్వరితగతిన ప్రారంభించాలి

- ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు

**వేములవాడ, ప్రభాతవార్త :** 12 కోట్ల రూపాయలతో రాజన్న గుడి చెరువు బండ్ సుందరీకరణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. హైదరాబాద్‌లోని విటిడిఎ కార్యాలయంలో టూరిజం, రాజన్న ఆలయ, విటిడిఎ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో 12 కోట్ల రూపాయలతో రాజన్న గుడి చెరువు బండ్ ఆధునీకరణకు టూరిజంశాఖ ఆధ్వర్యంలో నివేదికలు రూపొందించి ఆధ్యాత్మికత ఉట్టిపడే విధంగా మరియు స్నాన గట్టాలను మరియు భక్తులకు ఆధునిక సౌకర్యాలతో బండ్ సుందరీకరణ జరపాలని సంబంధిత టూరిజం అధికారులను ఆదేశించారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ కోసం రూ.18.50 కోట్ల రూపాయలతో సేకరించిన ఎకరం స్థలంలో ఆధునాతన వసతి సౌకర్యాలతో చేపట్టనున్న బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులు, 10 కోట్ల రూపాయలతో బోనాల మండపం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపట్టేందుకు పక్కాగా ప్రణాళికలను సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ సమీక్షలో విటిడిఎ వైస్ చైర్మన్ పురుషోత్తంరెడ్డి,



టూరిజంశాఖ ఎండి మనోహర్‌రావు, ఆలయ ఈవో కృష్ణప్రసాద్, వాడా సెక్రటరీ భుజరంగరావు ఈఈలు రాజేశం, అమరేందర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో రఘునందన్, వేములవాడ పట్టణ టిపివో శ్రీధర్, సిపివో విద్యాసాగర్, ఆర్కిటెక్ట్ ముక్తేశ్వర్ తదితరులు ఉన్నారు.